# నివాస్ న్యూస్

## తెలుగు దిన పత్రిక

సంపుటి : 01 సంచిక : 377 ఎడిటర్ : బజ్జూర్ల శ్రీనివాస్, ప్రకాష్ జాదవ్, శనివారం.24.05.2025 పేజీలు :6 వెల : రూ.4



## రిపోర్టర్లు కావలెను

నివాస్ న్యూస్ దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ క్రైమ్ రిపోర్టర్లు నియోజక వర్గాల వారీగా ఆర్ సి ఇన్‌చార్జిలు మరియు రిపోర్టర్లు కావలెను


ఫోన్ నెంబర్ : 8099995078
97058 52875

## నివాస్ న్యూస్ డిజిటల్ పేపర్ కోసం స్కాన్ చేయండి





## ఏపీలో యథావిధిగా డీ ఎస్ సి షెడ్యూల్ సుప్రీంకోర్టు స్పష్టం



ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ మే 23

టెట్, డీఎస్సీ పరీక్షల షెడ్యూల్ వాయిదా వేయాలని కోరుతూ సుప్రీంకోర్టులో పిటిషన్ వేసిన ఆరుగురు అభ్యర్థులు అభ్యర్థులు లేవనెత్తిన అంశంలో సరైన కారణాలు లేవని అభిప్రాయపడిన ధర్మాసనం ఈ మేరకు టెట్, డీఎస్సీ పరీక్షల షెడ్యూల్ యథావిధిగా కొనసాగుతుందని ఆదేశాలు జారీ.

## కేంద్రం కేటాయించే ఇళ్లలో దివ్యాంగులకు 4 శాతం రిజర్వేషన్



న్యూ ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ మే 23

కేంద్రం కేటాయించే ఇళ్లలో దివ్యాంగులకు 4 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు కేంద్ర గృహనిర్మాణ పట్టణ వ్యవహారాల మంత్రిత్వ శాఖ తాజాగా ఉత్తర్వులు జారీ చేసింది. ఇది సామాన్య ప్రజలకు అందుబాటులో ఉన్న నివాసాల్లో దివ్యాంగుల హక్కులను గుర్తించి, సమానత, గౌరవం, యాక్సెస్ అంశాలను బలోపేతం చేయడానికి గల ప్రధాన చర్యగా భావిస్తున్నారు.

## కాశ్మీర్ భారతదేశంలో అంతర్భాగం ఏ దేశం కూడా తన సొంత భూమి కోసం చర్చలు జరపదు.



ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ మే 23

జమ్మూ కాశ్మీర్‌లో కొంత భాగం పాకిస్తాన్ అక్రమ ఆక్రమణలో ఉంది. వారు దానిని ఎప్పుడు ఖాళీచేస్తారో మేమువారితో చర్చించాలనుకుంటున్నాము. ఎస్ జైశంకర్

## సీఎం చంద్రబాబు నాయుడు మీడియా సమావేశం.

### జలశక్తి మంత్రి సి.ఆర్.పాటిల్‌తో పోలవరంపై చర్చించాను పోలవరాన్ని 2027లోపు పూర్తి చేసేలా ప్రణాళిక ఉంది



ఆంధ్ర ప్రదేశ్ నివాస్ న్యూస్ మే 23

ఎంత త్వరగా వీలైతే.. అంత త్వరగా పోలవరాన్ని పూర్తి చేసి జాతికి అంకితం చేస్తాం. పోలవరం నాణ్యతలో రాజీపడం.. గత ప్రభుత్వ నిర్వాకం వల్ల డయాఫ్రమ్ వాల్ నిర్మాణానికి మళ్లీ రూ. 980 కోట్లు ఖర్చవుతోంది.పోలవరం–బనకచర్ల ప్రాజెక్టుకు రూ. 80 వేల కోట్లు ఖర్చవుతుంది. పోలవరం–బనకచర్ల ప్రాజెక్టు ద్వారా 200 టీఎంసీలను దారి మళ్లించవచ్చు. కేంద్రం అనుమతి ఇవ్వగానే పోలవరం–బనకచర్ల ప్రాజెక్టు ప్రారంభిస్తాం.శాంతిభద్రతలపై కేంద్ర హోంమంత్రి అమిత్‌షా సమీక్షించారు. అమరావతిని విభజన చట్టంలో పెట్టాలని కోరాం.. సానుకూలంగా స్పందించారు.

## డిఎస్‌సి యథాతథం

నివాస్ న్యూస్ ప్రతినిధి

న్యూఢిల్లీ బ్యూరో : రాష్ట్రంలో డిఎస్‌సి వాయిదా కోరుతూ దాఖలైన పిటిషన్లను సుప్రీంకోర్టు కొట్టివేసింది. ఏవైనా సమస్యలుంటే హైకోర్టును ఆశ్రయించాలని పిటిషనర్లకు సూచించింది.జూన్ 6నుంచి జులై 6 వరకు డిఎస్‌సి పరీక్షలు యథాతథంగా జరగనున్నాయి. ముందుగా ప్రకటించినషెడ్యూల్ ప్రకారమే డిఎస్‌సి, ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టెట్) జరుగుతాయనిసుప్రీంకోర్టుతేల్చిచెప్పింది.పరీక్షలను వాయిదావేయాలని కోరుతూ కొందరు అభ్యర్థులు దాఖలు చేసిన పిటిషన్‌ను శుక్రవారంకొట్టివేసింది.డిఎస్‌సి, టెట్ పరీక్షల షెడ్యూల్‌నువాయిదావేయాలనిఅభ్యర్థిస్తూ ఆరుగురుఅభ్యర్థులు సుప్రీంకోర్టును ఆశ్రయించారు.ఈ పిటిషన్‌పై విచారణ చేపట్టిన జస్టిస్ దీపాంకర్ దత్తా నేతృత్వంలోని ధర్మాసనం,అభ్యర్థులులేవనెత్తినఅంశాల్లోతగినకారణాలు కనిపించడం లేదని అభిప్రాయపడింది.

## న్యూఢిల్లీ రక్షణ శాఖ మంత్రి రంజిత్ సింగ్ జీని ఢిల్లీలో కలవడం అద్భుతంగా ఉంది.





న్యూఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ మే 23

భారతదేశ రక్షణ మరియు విమాన భవిష్యత్తుకు మూల స్తంభంగా ఆంధ్రప్రదేశ్ అవతరించడానికి సమగ్రమైన రోడ్ మ్యాప్ గురించి చర్చించాము. థీమాటిక్ డిఫెన్స్ హబ్స్ మరియు డిఆర్డిఓ లింక్డ్ సెంట్రెస్ ఆఫ్ ఎక్సలెన్స్ నుంచి వ్యూహాత్మక ఇన్ ఫ్రాస్ట్రక్చర్ మరియు పాలసీ ఆవిష్కరణలకు ప్రతిపాదనలు, ఆంధ్రప్రదేశ్ పూర్తిగా

ఆత్మనిర్భర్ భారత్ కు దోహదపడటానికి అతడి ప్రోత్సాహకరమైన ప్రతిస్పందన మరియు పూర్తి మద్దతు ఇస్తానని హామీ ఇచ్చినందుకు కృతజ్ఞతలు. – చంద్రబాబు

## ఐఫోన్లు అమెరికాలోనే తయారుకావాలి, లేదంటే 25% సుంకం ఆపిల్‌కు ట్రంప్ వార్నింగ్

### అమెరికాలో అమ్మే ఐఫోన్లు అక్కడే తయారవ్వాలని ట్రంప్ స్పష్టం

హైదరాబాద్ నివాస్ న్యూస్ మే 23

భారత్ లేదా ఇతర దేశాల్లో తయారు చేస్తే 25% సుంకం తప్పదని వార్నింగ్ టిమ్ కుక్‌కు ఈ విషయం ముందే చెప్పానన్న ట్రంప్ భారత్‌లో ఆపిల్ ఉత్పత్తి పెంపుపై ట్రంప్ తీవ్ర అసంతృప్తి ట్రంప్ వ్యాఖ్యలతో ఆపిల్ షేర్లు 3% పైగా పతనం అమెరికాలో విక్రయించే ఐఫోన్‌లను భారత్‌లో గానీ, మరే ఇతర దేశంలో గానీ కాకుండా అమెరికాలోనే తయారు చేయాలని, లేదంటే కనీసం 25 శాతం సుంకం చెల్లించాల్సి వస్తుందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆపిల్ సీఈఓ టిమ్ కుక్‌ను గట్టిగా హెచ్చరించారు. ఈ పరిణామం భారత్‌లో ఐఫోన్ల ఉత్పత్తిని పెంచాలనుకుంటున్న ఆపిల్ ప్రణాళికలకు ఆటంకం కలిగించేలా ఉంది. అమెరికాలో అమ్ముడయ్యే ఆపిల్ ఐఫోన్లు భారత్‌లోనో, మరే ఇతర దేశంలోనో కాకుండా అమెరికాలోనే తయారు కావాలని నేను చాలా కాలం క్రితమే టిమ్ కుక్‌కు తెలియజేశాను" అని ట్రంప్ శుక్రవారం తన ట్రూత్ సోషల్ పోస్ట్‌లో పేర్కొన్నారు. ఒకవేళ అలా జరగని పక్షంలో, ఆపిల్ సంస్థ అమెరికాకు కనీసం 25 శాతం సుంకం చెల్లించాల్సి ఉంటుందని ఆయన హెచ్చరించారు. ఈ వార్తల నేపథ్యంలో ప్రీమార్కెట్ ట్రేడింగ్‌లో ఐఫోన్ తయారీ సంస్థ ఆపిల్ షేర్లు 3 శాతానికి పైగా పడిపోయాయి. చైనాపై ట్రంప్ విధించిన సుంకాల నేపథ్యంలో, ఆపిల్ సంస్థ తమ సరఫరా వ్యవస్థలను సర్దుబాటు చేసుకుంటూ ఐఫోన్ తయారీని భారత్‌కు మార్చాలని చూస్తోంది. ఈ ప్రణాళికే అమెరికా అధ్యక్షుడికి తీవ్ర అసంతృప్తిని కలిగిస్తోంది. గతవారం తన మధ్యప్రాచ్య పర్యటన సందర్భంగా కూడా ట్రంప్ ఈ విషయాన్ని ప్రస్తావించారు. "నిన్న నాకు టిమ్ కుక్‌తో చిన్న సమస్య వచ్చింది. ఆయన భారత్‌లో భారీగా ఉత్పత్తి చేస్తున్నారు. మీరు భారత్‌లో ఉత్పత్తి చేయడం నాకు ఇష్టం లేదు" అని ట్రంప్ వ్యాఖ్యానించారు. తమ చర్చల ఫలితంగా, ఆపిల్ అమెరికాలో ఉత్పత్తిని పెంచుతుందని ట్రంప్ తెలిపారు. ట్రంప్ తాజా వ్యాఖ్యలు, సుంకాలు మరియు భౌగోళిక రాజకీయ ఆందోళనల నేపథ్యంలో చైనాపై ఆధారపడటాన్ని తగ్గించుకునేందుకు వచ్చే




ఏడాది చివరి నాటికి అమెరికాకు అవసరమైన ఐఫోన్లలో అధిక భాగాన్ని భారత్ నుంచి సేకరించాలన్న ఆపిల్ ప్రణాళికకు అడ్డంకిగా మారాయి. ఆపిల్ ప్రస్తుతం చాలా వరకు ఐఫోన్‌లను చైనాలోనే తయారు చేస్తోంది. అమెరికాలో స్మార్ట్‌ఫోన్ల ఉత్పత్తిని చేపట్టడం లేదు. కఠినమైన కోవిడ్ లాక్‌డౌన్‌ల కారణంగా తమ అతిపెద్ద ప్లాంట్‌లో ఉత్పత్తిని దెబ్బతిన్నప్పటి నుంచి ఆపిల్, దాని సరఫరాదారులు ప్రపంచంలోని రెండో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ అయిన చైనా నుంచి తమ కార్యకలాపాలను వేగంగా తరలిస్తున్నారు. భారత్‌లో తయారవుతున్న ఐఫోన్లలో ఎక్కువ భాగం దక్షిణ భారతదేశంలోని ఫాక్స్‌కాన్ టెక్నాలజీ గ్రూప్ ఫ్యాక్టరీలో అసెంబుల్ అవుతున్నాయి. విస్ట్రాన్ కార్పొరేషన్ స్థానిక వ్యాపారాన్ని కొనుగోలు చేసి, పెగాట్రాన్ కార్పొరేషన్ కార్యకలాపాలను నిర్వహిస్తున్న టాటా గ్రూప్ ఎలక్ట్రానిక్స్ తయారీ విభాగం కూడా కీలక సరఫరాదారుగా ఉంది. టాటా, ఫాక్స్‌కాన్ సంస్థలు దక్షిణ భారతదేశంలో కొత్త ప్లాంట్లను నిర్మిస్తూ, ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచుతున్నాయని బ్లూమ్‌బెర్గ్ న్యూస్ గతంలో నివేదించింది. మార్చి వరకు గత 12 నెలల్లో ఆపిల్ భారత్‌లో 22 బిలియన్ డాలర్ల విలువైన ఐఫోన్‌లను అసెంబుల్ చేసింది. అంతకుముందు ఏడాదితో పోలిస్తే ఉత్పత్తిని దాదాపు 60 శాతం పెంచింది. ట్రంప్ తాజా హెచ్చరికలతో ఆపిల్ భవిష్యత్ వ్యూహాలు ఎలా మారతాయో చూడాలి.

## మా నీళ్లు ఆపితే మీ ఊపిరి ఆపుతాం భారత్‌ను హెచ్చరించిన పాక్ సైనిక ప్రతినిధి

### సింధు జలాలపై భారత్‌కు పాక్ ఆర్మీ తీవ్ర హెచ్చరిక

ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ మే 23

ఉగ్రవాది హాఫీజ్ సయీద్ వ్యాఖ్యలను పునరుద్ఘాటించిన పాక్ సైనిక ప్రతినిధి "మా నీళ్లు ఆపితే, మీ ఊపిరి ఆపుతాం" అంటూ వ్యాఖ్య ఉగ్రవాదానికి మద్దతు ఆపే వరకు ఒప్పందం నిలిపివేత అని భారత్ స్పష్టం ఆక్రమిత కశ్మీర్‌ను ఖాళీ చేయడంపైనే చర్చలన్న భారత విదేశాంగ శాఖ రక్తం, నీళ్లు కలిసి ప్రవహించవన్న ప్రధాని మోదీ సింధు నదీ జలాల ఒప్పందం విషయంలో భారత్‌కు పాకిస్థాన్ సైనిక ప్రతినిధి లెఫ్టినెంట్ జనరల్ అహ్మద్ షరీఫ్ చౌదరి తీవ్ర హెచ్చరికలు జారీ చేశారు. ఉగ్రవాద సంస్థ లష్కరే తోయిబాకు చెందిన ఉగ్రవాది హాఫీజ్ సయీద్ గతంలో ఉపయోగించిన పదజాలాన్నే ఆయన పునరుద్ఘాటించడం గమనార్హం. ఉగ్రవాదాన్ని ఆపేంత వరకు సింధు జలాల ఒప్పందాన్ని నిలిపివేస్తున్నట్లు భారత్ తీసుకున్న నిర్ణయంపై ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. పాకిస్థాన్‌లోని ఓ విశ్వవిద్యాలయంలో జరిగిన సభలో మాట్లాడుతూ, "మీరు మా నీటిని అడ్డుకుంటే, మేము మీ ఊపిరిని అడ్డుకుంటాం" అని చౌదరి భారత్‌ను ఉద్దేశించి వ్యాఖ్యానించినట్లు సమాచారం. 2008 ముంబై దాడుల సూత్రధారి, లష్కరే తోయిబా వ్యవస్థాపకుడు హాఫీజ్ సయీద్ కూడా గతంలో ఇదే తరహా బెదిరింపులకు పాల్పడ్డాడు. ఈ వ్యాఖ్యలు ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. జమ్మూకశ్మీర్‌లోని పహల్గామ్ లో జరిగిన ఉగ్రదాడిలో 26 మంది మరణించిన అనంతరం, ఏప్రిల్ 23న భారత్ సింధు జలాల ఒప్పందంలోని కొన్ని భాగాలను నిలిపివేసింది. 1960లో ప్రపంచ బ్యాంకు మధ్యవర్తిత్వంతో కుదిరిన ఈ ఒప్పందం, సింధు నది మరియు దాని ఉపనదుల నీటి




పంపకాలకు సంబంధించినది. ఈ పరిణామాలపై భారత విదేశాంగ శాఖ గురువారం స్పందించింది. ఉగ్రవాదం, చర్చలు ఒకేసారి సాగవని విదేశాంగ శాఖ ప్రతినిధి రణ్‌ధీర్ జైస్వాల్ స్పష్టం చేశారు. పాకిస్థాన్ అక్రమంగా ఆక్రమించుకున్న భారత భూభాగాలను ఖాళీ చేయడంపై మాత్రమే భవిష్యత్తులో చర్చలు ఉంటాయని ఆయన తేల్చిచెప్పారు. పాకిస్థాన్ ఉగ్రవాదానికి మద్దతు ఇవ్వడం విశ్వసనీయంగా, శాశ్వతంగా ఆపేంత వరకు సింధు జలాల ఒప్పందం నిలిపివేతలోనే ఉంటుందని జైస్వాల్ పునరుద్ఘాటించారు. "నీరు, రక్తం కలిసి ప్రవహించవు" అన్న ప్రధాని మోదీ వ్యాఖ్యలను ఆయన గుర్తుచేశారు. అంతకుముందు, రాజస్థాన్‌లోని బికనీర్‌లో జరిగిన ఓ బహిరంగ సభలో ప్రధాని నరేంద్ర మోదీ మాట్లాడుతూ, ఉగ్రవాదానికి మద్దతు కొనసాగిస్తే పాకిస్థాన్ "ప్రతి పైసా కోసం కష్టపడాల్సి వస్తుందని" హెచ్చరించారు. "భారతీయుల రక్తంతో ఆడుకోవడం ఇప్పుడు పాకిస్థాన్‌కు చాలా ఖరీదైన వ్యవహారంగా మారుతుంది" అని మోదీ ఘాటుగా వ్యాఖ్యానించారు.

## గ్రామ పాలన అధికారి పరీక్షకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతం నేడొక ప్రకటనలో తెలిపారు



**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లామే, 23 నివాస్ న్యూస్ ప్రతినిధి:-**

గ్రామ పాలన అధికారి పరీక్షకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతమ్ నేడొక ప్రకటనలో తెలిపారు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కూకట్ పల్లిలో గల మహిళా డిగ్రీ కాలేజీలో ఈనెల 25 న గ్రామ పాలన అధికారి పరీక్ష నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జిల్లాలోని 52 మంది అర్హులైన ఆప్షన్ ఇచ్చిన విఆర్ఓలు ఈ పరీక్షకు హాజరవుతున్నట్లు, పరీక్ష ఉదయం 10:30 నుండి 1:30 వరకు జరుగుతుందని కలెక్టరు వివరించారు. పరీక్ష కేంద్రంలోనికి ఉదయం 9.30 గంటల నుండి 10.00 గంటల వరకు మాత్రమే అనుమతిస్తారని ఇట్టి విషయాన్ని అభ్యర్థులు గమనించి, అరగంట ముందే పరీక్షా కేంద్రానికి చెరుకోవాలని ఆయన పేర్కొన్నారు అభ్యర్థులకు ఏవైనా సందేహాలు ఉంటే టోల్ ఫ్రీ నెంబర్ 733 720 99 0 ఫోన్ నెంబర్ లో సంప్రదించగలరని కలెక్టర్ సూచించారు


## మోడల్ స్పోర్ట్స్ స్కూల్ కిన్నెరసాని,కాచనపల్లి లో అవుట్సోర్సింగ్ కోచ్ ఉద్యోగాలు



**నివాస్ న్యూస్ భద్రాచలం**

భద్రాచలం ఐటిడిఎ పరిధిలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పరిధిలో నిర్వహిస్తున్న గిరిజన సంక్షేమ మోడల్ స్పోర్ట్స్ స్కూల్ (బాలురు) కిన్నెరసాని నందు ఆర్చరీ కోచ్,మోడల్ స్పోర్ట్స్ స్కూల్ (బాలికలు) కాచనపల్లి నందు కబడ్డీ కోచులుగా అవుట్సోర్సింగ్ పద్ధతి ద్వారా పనిచేయడానికి ఒక సంవత్సరం NS NIS డిప్లోమా సంబంధిత క్రీడల నందు అర్హులైన అభ్యర్థిని, అభ్యర్థుల నుండి దరఖాస్తుల కోరుచున్నట్లు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి.రాహుల్ శుక్రవారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు.కావున ఆసక్తి మరియు అర్హత కలిగిన వారు పూర్తి చేసిన దరఖాస్తు ఫారం ను (బయో డేటా) తగు ధ్రువ పత్రములు జతపరిచి స్పోర్ట్స్ ఆఫీసర్ ఐటీడీఏ ప్రాంగణంలోని పి ఎమ్ ఆర్ సి కార్యాలయము నందు వ్యక్తిగతంగా సమర్పించగలరని లేదా dtdo.bhadradri@gmail.comనకు ఈ మెయిల్ ద్వారా పంపించగలరని కోరుచూ, ఇట్టి దరఖాస్తులను ఈనెల 26వ తేదీ నుండి వచ్చే నెల జూన్ 03 తేదీ సాయంత్రం 5:00 గంటల వరకు స్వీకరించబడునని ఆయన తెలుపుతూ,పూర్తి వివరాల కోసం 9848988205, 9912362053 ఫోన్ నెంబర్లకు కార్యాలయం పని దినాలలో ఉదయం 10:30 నుండి సాయంత్రం 5 గంటల వరకు సంప్రదించి వివరాలు తెలుసుకోవాలని ఆయన కోరారు.

## బహిరంగ ప్రదేశాల్లో మాస్క్ వాడండికేంద్ర ఆరోగ్యశాఖ



**ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ మే 23**

దేశవ్యాప్తంగా ఇప్పటివరకు 260 కరోనా పాజిటివ్ కేసులు నమోదైన నేపథ్యంలో కేంద్ర ఆరోగ్యశాఖ అన్ని రాష్ట్రాలకు హెచ్చరికలు జారీ చేసింది. బహిరంగ ప్రదేశాల్లో మాస్క్ వాడాలని, దూరం పాటించాలని ప్రజలకు సూచించింది. ఆసుపత్రుల్లో కోవిడ్ వార్డులు, టెస్టింగ్ కిట్స్, ICU బెడ్స్, ఆక్సిజన్, వెంటిలేటర్లు సిద్ధం చేయాలని రాష్ట్రాలకు కీలక ఉత్తర్వులు విడుదల చేసింది.

## ప్రతి ఉపాధ్యాయుడు నిత్య విద్యార్థిగా ఉండాలి :కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు



**నివాస్ న్యూస్ కొత్తగూడెం**

భారత్ పబ్లిక్ స్కూల్ నందు జరుగుతున్న ఆంగ్ల ఉపాధ్యాయుల వృత్యంతర శిక్షణా కార్యక్రమానికి విచ్చేసిన కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఉపాధ్యాయులకు శిక్షణ అనేది చాలా అత్యవసరమని అన్నారు.ప్రతి ఉపాధ్యాయుడు విద్యార్థికి చక్కని చేతి రాతతో పాటు అనేక రకాల స్కిల్స్ మీద అవగాహన పెంచుకుంటూ, విద్యార్థి భవిష్యత్తులో ఉన్నత స్థానాన్ని అధిరోహించేలా చూడాలని, నోట్ బుక్ నందు విద్యార్థి రాసిన అంశాలను తప్పనిసరిగా సరిదిద్దాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కోర్సు డైరెక్టర్ జిల్లా ప్లానింగ్ కోఆర్డినేటర్ యన్.సతీష్ కుమార్, రిసోర్స్ పర్సన్ లు సైదులు మీరా హుస్సేన్,మురళి,జానకి, లక్ష్మీనారాయణ మరియు ఆంగ్ల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## సరస్వతి పుష్కరాల్లో పాల్గొన్న ఎంపీ ఈటెల రాజేందర్...





**జయశంకర్ భూపాలపల్లి, మే 23నివాస్ న్యూస్ ప్రతినిధి:-**

కాళేశ్వరం వద్ద సరస్వతి పుష్కరాలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. ఎనిమిదో రోజున మహారాష్ట్ర, ఛత్తీస్గఢ్, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల నుండి భక్తులు భారీగా తరలివచ్చి త్రివేణి సంగమంలో పుణ్యస్నానాలు ఆచరించి, శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామి, శుభనంద దేవి సరస్వతి ఆలయాల్లో దర్శనాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా పార్లమెంటు సభ్యుడు ఈటెల రాజేందర్, మాజీ ఎంపీ అజ్మీర సీతారాం నాయక్, బీజేపీ నాయకుడు ప్రదీప్ రావు త్రివేణి సంగమంలో స్నానం ఆచరించి, శ్రీ కాళేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం సరస్వతి ఘాట్ వద్ద కాశీ పండితుల సమక్షంలో నవరత్న మాల గంగా హారతిలో పాల్గొన్నారు. ఈ గంగా హారతి భక్తులకు ప్రధాన ఆకర్షణగా నిలుస్తోంది. సుదూర ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు సాయంత్రం వరకు వేచి ఉండి భక్తిశ్రద్ధలతో గంగా హారతిని తిలకిస్తున్నారు. పూజా కార్యక్రమాలు పూర్తి అయిన అనంతరం భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా చర్యలు తీసుకోవాలని, పుష్కరాల నిర్వహణపై పూర్తి సమీక్ష చేసి మెరుగైన ఏర్పాట్లు చేయాలని ఎంపీ ఈటెల రాజేందర్ ప్రభుత్వాన్ని కోరారు.

## బెట్టింగ్ యాప్ లపై సుప్రీంకోర్టులో విచారణ





**ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ మే 23**

బెట్టింగ్ యాప్లతో యువత ప్రాణాలు కోల్పోతున్నారంటూ సుప్రీంకోర్టులో కేఏ పాల్ పిటిషన్ కేంద్ర ప్రభుత్వంతో పాటు ప్రతివాదులకు నోటీసులు ఇచ్చిన న్యాయస్థానం అవసరమైతే రాష్ట్రాలకు కూడా నోటీసులు ఇస్తామన్న కోర్టు.

## ఐక్య ఉద్యమాలతోనే సమస్యలను సాధించాలి : టిఎస్ టిటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బానోత్ రాములు నాయక్

### బకాయిలను వెంటనే విడుదల చేయాలి:టిఎస్ టిటిఎఫ్

**నివాస్ న్యూస్ జూలూరుపాడు**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,జూలూరుపాడు మండలం నందు జరుగుతున్న ఉపాధ్యాయుల ఐదు రోజుల వృత్యంతర శిక్షణ కార్యక్రమానికి టిఎస్ టిటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బానోత్ రాములు నాయక్ విచ్చేసి పలు సమస్యలు వాటి సాధన గురించి ఉపాధ్యాయులతో మాట్లాడారు. ప్రభుత్వం ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం పట్ల నిర్లక్ష్యం చూపుతోందని ఎన్నికల మేనిఫెస్టోలో గౌరవ ముఖ్యమంత్రి ప్రకటించిన హామీలను అమలు చేయాలి.. 2023 జనవరి నుండి ఇప్పటివరకు ఐదు డిఏలు పెండింగ్లో ఉన్నాయని, పి ఆర్ సి గడువు పూర్తయి ఇప్పటికి 22 నెలలు కావస్తుందని 51 శాతం ఫిట్మెంట్ నీ తక్షణమే ప్రకటించాలని, ఎంప్లాయ్ హెల్త్ కార్డులను అమలు చేయాలని, సిపిఎస్ రద్దుచేసి ఓ పి ఎస్ ను పునరుద్ధరణ చేయాలని, 317 జీవోలో ఇంకా పెండింగ్లో ఉన్న సమస్యలన్నీ పరిష్కరించాలని, 2008 కాంట్రాక్ట్ బేసిక్ డీఎస్సీ వారికి జీతాలు వెంటనే చెల్లించాలని, 2022 ఆగస్టు నుండి ట్రెజరీలో గల పెండింగ్ బిల్స్ అన్ని తక్షణమే పరిష్కరించాలని, లేదంటే భవిష్యత్తు ఉద్యమ కార్యచరణను ప్రకటిస్తామని టిఎస్ టిటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బానోత్ రాములు నాయక్ అన్నారు.జూన్ 9 తారీఖున జేఏసీ ఆధ్వర్యంలో ఇంద్ర పార్క్ వద్ద ధర్నా కార్యక్రమం ఉన్నందున ప్రతి ఉ పాధ్యాయులు కచ్చితంగా పాల్గొని ఈ ధర్నాను విజయవంతం చేయాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి భద్రాద్రి



జిల్లా అధ్యక్షుడు మోహన్ రాథోడ్ మాట్లాడుతూ మన సమస్యలు మనమే సాధించుకుందాం అనే నినాదంతో ఉపాధ్యాయులను ఉద్దేశించి మాట్లాడడం జరిగింది. ఈ కార్యక్రమంలో టిఎస్ టిటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బి.శ్రీను,భాస్కర్,భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు మోహన్ రాథోడ్, జూలూరుపాడు మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు జి.సీతారాములు డి.హనుమ జాదవ్,లక్ష్మీదేవిపల్లి మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కృష్ణ, జూలూరుపాడు మండల మహిళా అధ్యక్షురాలు స్వరూప,వీరభద్రం మండల కార్యదర్శిలు గోపాల్, పెంటయ్య,శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## కాళేశ్వరం లో సరస్వతి పుష్కరాలలో కాశి పండితులతో సరస్వతి ఘాటు వద్ద పూజా కార్యక్రమంలో పాల్గొన్న జర్నలిస్ట్ లావుడియా పల్లవి రాజు నాయక్ రెవెన్యూ డిపార్ట్మెంట్ లావుడియా హేమా నాయక్ విజయ దంపతులు...




జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాళేశ్వరం మే,22నివాస్ న్యూస్ ప్రతినిధి:- జయశంకర్ భూపాలపల్లి మాదాపూర్ కాళేశ్వరం సరస్వతి పుష్కరాలకు ఎనిమిదో రోజు సైతం పుణ్య స్థానాలు ఆచరించేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలి రావడం జరుగుతుంది. ఉదయం నుండి మహారాష్ట్ర చత్తీస్గడ్ తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాల నుండి భక్తులు కాళేశ్వరం చేరుకొని త్రివేణి సంగమంలో పుణ్య స్థానాలు ఆచరించి శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామి దర్శనం తో పాటు శుభనంద దేవి సరస్వతి ఆలయంలో దర్శనాలు చేసుకుని పునీతులు అవుతున్నారు ముఖ్యంగా ఈరోజు ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ సభ్యులు లావుడియా పల్లవి రాజు నాయక్ జీవన శ్రీ రెవెన్యూ డిపార్ట్మెంట్ లావుడియా విజయ హేమానాయక్ శ్రీకాంత్ దంపతులు పాల్గొని త్రివేణి సంఘంలో పుణ్య స్థానాలు ఆచరించి శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామి దర్శనం తో పాటు ప్రత్యేక ఆకర్షణంగా గంగ హారతి సరస్వతి పుష్కరాలలో కాశీ పండితులతో సరస్వతి ఘాటు వద్ద నిర్వహిస్తున్న నవరత్న మాల గంగా హారతి ప్రత్యేక ఆకర్షణంగా నిలుస్తుంది గంగా హారతిని కిలికించేందుకు సుదుర ప్రాంతాల నుండి వస్తున్న భక్తులు సాయంత్రం వరకు వేచి ఉండి అత్యంత భక్తిశ్రద్ధలతో నవరత్న మాల గంగా హారతిని తిలకించి తమ



భక్తిని చాటుకుంటున్నారు పుష్కర స్నానం ఆచరించిన లంబాడా లైవ్ ఐక్యవేదిక ఉమ్మడి జిల్లా అధ్యక్షులు ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్టు అసోసియేషన్ రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ సభ్యులు లావుడియా పల్లవి రాజు నాయక్ జీవన శ్రీ రెవెన్యూ డిపార్ట్మెంట్ లావుడియా విజయ హేమ నాయక్ శ్రీకాంత్ దంపతులు సరస్వతి పుష్కర స్థానాన్ని ఆచరించారు శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు సహకరించిన ఆలయ కమిటీ చైర్మన్ పోలీస్ డిపార్ట్మెంట్ మరియు ఆలయ సిబ్బంది లకు జర్నలిస్టులకు స్పెషల్ దర్శనం మా దంపతులకు దగ్గర ఉండే సహకారం అందించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలుపుకున్న లావుడియా పల్లవి రాజు నాయక్ లావుడియా విజయ హేమ నాయక్ దంపతులు

## మేడ్చల్ - మల్కాజిగిరి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సీ. ఉమా గౌరి ఒక కోవిడ్-19 పాజిటివ్ కేసు నమోదైన విషయాన్ని ధృవీకరించారు....

మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా మే, 23నివాస్ న్యూస్ ప్రతినిధి:- మేడ్చల్ - మల్కాజిగిరి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సీ. ఉమా గౌరి ఒక కోవిడ్-19 పాజిటివ్ కేసు నమోదైన విషయాన్ని ధృవీకరించారు. ఈ కేసు వ్యక్తి వివేకానంద నగర్, కూకట్పల్లి నివాసం కలిగిన ఒక పల్మనాలజిస్ట్ (శ్వాసకోశ డాక్టర్) కావడం గుర్తించబడింది.ల ఆ వ్యక్తి ఐదు రోజుల పాటు కోవిడ్ ఐసోలేషన్ నిబంధనలను పాటించారు.కాంటాక్ట్ ట్రేసింగ్ పూర్తయింది మరియు ఇప్పటి వరకు వాళ్ల కుటుంబ సభ్యులు ఇతరులలో ఎటువంటి లక్షణాలు కనిపించలేదు. ప్రస్తుతం ఆయనకు ఎటువంటి లక్షణాలు లేవు, పూర్తిగా కోలుకున్నారు. ఆయనకు నియంత్రణ చర్యలను కొనసాగించమని సూచించబడింది. కుటుంబ సభ్యులు మరియు సన్నిహితులు వైద్య అధికారుల పర్యవేక్షణలో ఉన్నారు. ఎవరైనా జ్వరం లేదా కోవిడ్ లక్షణాలు కనిపించిన వెంటనే ఆరోగ్య శాఖకు తెలియజేయాలని సూచించారు. డాక్టర్ సీ. ఉమా గౌరి ప్రజలకు భయపడాల్సిన అవసరం లేదని, పరిస్థితి పూర్తిగా నియంత్రణలో ఉందని భరోసా ఇచ్చారు. వైద్యఆరోగ్య, శాఖ సిబ్బంది ఏ పరిస్థితినైనా సమర్థంగా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. కోవిడ్ లక్షణాలు కనిపించిన సందర్భంలో ప్రజలు తమకు సమీపంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు ( పి హెచ్ సి లు), పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు ( యు పి హెచ్ సి లు), బస్తీ



దవాఖానాలు లేదా పల్లె దవాఖానాలను సంప్రదించాలని సూచించారు.

## బకాయి వేతనాలు విడుదల చేయాలి

ముమ్మిడివరం, ఉప్పలగుప్తం: ఉపాధిహామీ చట్టంలో పని చేసిన కూలీల వేతన బకాయిలను తక్షణమే విడుదల చేయాలని ఏపి వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు దడాల సుబ్బారావు డిమాండ్ చేశారు. శుక్రవారం ముమ్మిడివరం మండలం అనాథపురం, ఉప్పలగుప్తం మండలం భీమనపల్లి, వెలసవిల్లి గ్రామాల్లో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో జరుగుతున్న ఉపాధి పనుల ప్రాంతాల్లో కూలీలను కలుసుకున్నారు. వారు ఎదుర్కొంటున్న ఇబ్బందులను అడిగి తెలుసుకు న్నారు. ఈ సందర్భంగా దడాల సుబ్బారావు మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి కోపం వచ్చినప్పుడల్లా ఉపాధి పథకాన్ని ఎత్తి వేస్తామని అంటున్నాడని, గ్రామాల్లో ఉన్న పెత్తందారులు కూడ అదేమాట అంటున్నారని అన్నారు. ఎట్టి పరిస్థితిలో ఈ పథకం రద్దు అవ్వకుండా పోరాటం చేస్తామని తెలిపారు. ఈ పథకాన్ని కాపాడు కుంటేనే కార్మికులకు ఎంతో కొంత మేలు జరుగుతుందని గుర్తుంచుకోవాలన్నారు. ఉపాధి కార్మికులకు పనిదినాలు 200 రోజులకు పెంచాలని, కూలి ధరను రూ.600 చేయాలని, గతంలో మాదిరిగా ఫే స్లిప్ను ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్మికులు ఎవరైనా ప్రమాదవశాత్తు మరణిస్తే ఇన్సూరెన్స్ రూ 5లక్షలు ఇవ్వాలని అన్నారు. పని ప్రాంతంలో ప్రాథమిక వైద్యానికి సంబంధించిన కిట్లు అందుబాటులో



ఉంచాలని, పని ప్రాంతంలో టెంట్లు వేయాలని, పనులు చేపట్టేందుకు గునపం, పారా వంటి పని ముట్లు అందించాలని డిమాండ్ చేశారు కూలి పని నిబంధనల ప్రకారం పూర్తియినా మధ్యాహ్నం 12 గంటల వరకూ పని ప్రాంతంలోనే ఉండాలని అధికారులు ఆదేశించడం సరికాదని, 11 గంటలకే రెండవ మస్తరు వేసి కూలీలను పంపించాలని డిమాండ్ చేశారు ప్రభుత్వం ఎన్నికలు ముందు ఇచ్చిన ప్రకారం కూలీలు అందరికి ఆరు నెలల పాటు రూ.6 వేలు పింఛన్ను ఇవ్వాలని డిమాండ్ చేశారు.

# కడప జిల్లాలో చిన్నారిపై అత్యాచారం!హత్య?



కడప జిల్లా నివాస్ న్యూస్ మే23

ఆంధ్రప్రదేశ్‌లో మరో దారుణం చోటు చేసుకుం ది,కడప జిల్లాలో నాలుగేళ్ల చిన్నారిపై అత్యాచారం చేసి.. ఆపై హత్య చేశాడు ఓ కామాంధుడు నాలుగేళ్ల చిన్నారిని రేప్ చేసి.. చంపి ముళ్లపొదల్లో వేసిన దారు ణ ఘటన కడప జిల్లా మైలవరంలోని కంబాల దిన్నె గ్రామంలో శుక్రవారం చోటు చేసుకుంది. జమ్మలమడుగు మండలం మోరగుడి గ్రామానికి చెందిన ఓ వివాహ కార్య క్రమానికి వచ్చిన ఓ యువ కుడు ఈ దారుణానికి ఒడిగట్టినట్లు స్థానికులు తెలిపారు. ఆ యువకుడిని పోలీసులు అదుపులోకి తీసుకొని మైలవరం పోలీస్ స్టేషన్ కు తరలించారు. అయితే, నిందితుడిని ఎన్ కౌంటర్ చేయాలని స్థానికు లు డిమాండ్ చేస్తున్నారు.. ఇక, చిన్నారిని రేప్ చేసి హత్య చేసిన ఘటనపై గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి స్పందిస్తూ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు.. ఈ మధ్యకాలంలో కొంతమందిలో మానవత్వం పూర్తిగా నశించిందన్న ఆమె.. ఇటువంటి వారిని ప్రభుత్వం క్షమించదని హెచ్చరించారు.. బాలికపై అఘాయిత్యానికి పాల్పడిన వ్యక్తిని అరెస్టు చేశాం.. ఇటువంటి ఘట నలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు ఉంటాయ న్నారు.. బాలికలపై జరుగు తున్న అఘాయిత్యాలను ప్రభుత్వం చాలా సీరియస్ గా తీసుకుంది ఎవరైనా అమ్మాయిలను ముట్టుకో వాలంటేనే వణికేలా చర్యలు తీసుకుంటామని అన్నారు.

# హైదరాబాద్ లో స్లీపర్ సెల్స్ గుర్తిస్తున్నాం డీజీపీ



హైదరాబాద్ నివాస్ న్యూస్ మే 23

పేలుళ్ల కుట్ర సూత్రధారి సమీర్ కేసు దర్యాప్తు కొనసాగుతోందని డిజిపి జితేందర్ తెలిపారు. నిందితులు ఉగ్ర కుట్రకు ఒక గ్రూప్ ఏర్పాటు చేసుకునేందుకు ప్రయత్నిస్తే తాము విచ్ఛిన్నం చేశామని చెప్పారు. హెచ్.వై.డి లో ఉన్న స్లీపర్ సెలను గుర్తిస్తున్నామన్నారు. వారికి కౌన్సెలింగ్ నిర్వహిస్తామని పేర్కొన్నారు. మరోవైపు రాష్ట్రంలో ఇప్పటి వరకు 300 మంది మావోలు లొంగిపోయారని, ఇంకా ఎవరైనా ఉంటే సరెండర్ కావాలని పిలుపునిచ్చారు.

# విద్యార్థులను సన్మానించిన మంత్రి సీతక్క







హైదరాబాద్ నివాస్ న్యూస్ మే 23

బంజారాహిల్స్‌లోని కుమురంభీం ఆదివాసీ భవన్‌లో గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో 'మిక్స్ సక్సెస్ మీట్ 2025' కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా మంత్రి సీతక్క హాజరయ్యారు. ఈసందర్భంగా టెన్త్, ఇంటర్, ఎంసెట్, జేఈఈ మెయిన్స్‌లో ప్రతిభ కనబరిచిన గిరిజన విద్యార్థులను ఆమె సత్కరించారు. అనంతరం విద్యార్థులకు సీతక్క అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# కరోనా రిటర్న్స్!




హైదరాబాద్ నివాస్ న్యూస్ మే 23

మళ్లీ విజృంభిస్తున్న కరోనా.. అప్రమత్తమైన తెలుగు రాష్ట్రాలు ఏపీలోని విశాఖలో తొలి కరోనా కేసు నమోదు తాజాగా తెలంగాణలోని హైదరాబాద్‌లో సైతం కరోనా కేసు నమోదు భారత్‌లోని పలు రాష్ట్రాల్లో నమోదవుతున్న కరోనా కేసులు సింగపూర్, థాయ్‌లాండ్, హాంకాంగ్‌లో కేసులు

# ఏపీలో కోవిడ్ పాజిటివ్ కేసు నమోదు

## విశాఖపట్నం మద్దిలపాలెంలో ఓ వివాహితకు కరోనా పాజిటివ్



విశాఖపట్నం నివాస్ న్యూస్ మే 23

ఏపీలో విశాఖపట్నంలో గురువారం కోవిడ్ పాజిటివ్ కేసు నమోదైంది. విశాఖపట్నం మద్దిలపాలెం, యు పి హెచ్ సి పిఠాపురం కాలనీకి చెందిన వివాహితకు కరోనా పాజిటివ్ గా నిర్ధారణ అయింది. ఆమెతో పాటు భర్త ఇద్దరు పిల్లలకు కూడా ఆర్.టి.పి.సి.ఆర్ పరీక్షలు చేశారు. ముందుగా మలేరియా డెంగ్యూ అని భావించి వైద్య పరీక్షలు నిర్వహించగా, కోవిడ్ పాజిటివ్గా నిర్ధారణ అయింది. కాగా, కోవిడ్ కేస్ నమోదైన చుట్టుపక్కల వారందరికీ నిర్ధారణ పరీక్షలు చేయాలని ప్రభుత్వం ఆదేశాలు జారీచేసింది.అలాగే వారం రోజుల పాటు వారు హెూం క్వారంటైన్లో ఉండాలని సూచించారు. ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, కొవిడ్ పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు.

# అన్నవరం సత్యదేవుని హుండీ ఆదాయం ఎంతంటే.



ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ మే 23

కాకినాడశ్రీ వీర వేంకట సత్యనారాయణ స్వామివారి దేవస్థానానికి హుండీల ద్వారా 26రోజులకు గాను రూ.1,55,04,639 ఆదాయం వచ్చింది. హుండీల ఆదాయం బుధవారం లెక్కించారు. ఈ కానుకల్లో నగదు రూ.1,46,96,779, చిల్లర నాణేలు రూ.8,07,860 వచ్చాయని చైర్మన్ రోహిత్, ఈఓ సుబ్బారావు తెలిపారు. బంగారం 48గ్రాములు, వెండి 730గ్రాములు వచ్చినట్లు చెప్పారు. రోజుకి సరాసరి రూ. 5,96,332 హుండీ ఆదాయం వచ్చినట్లు వారు తెలిపారు.

# నేడు అమిత్‌షా, రాజ్‌నాథ్‌తో సీఎం చంద్రబాబు భేటీ



ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ మే 23

నిన్న రాత్రి ఢిల్లీ చేరుకున్న సీఎం చంద్రబాబు నాయుడు , నేడు ఉదయం నుండి రాష్ట్రపతి భవన్‌లో కేంద్ర మంత్రులతో సమావేశమవుతారు. ఈ మేరకు ఆయన్ను వరుసగా: ప్రహ్లాద్ జోషి రాజ్‌నాథ్ సింగ్ CR పాటిల్ జితేంద్రసింగ్ నిర్మలా సీతారామన్ అమిత్ షా అశ్వినీ వైష్ణవ్ తదితరులతో సమావేశమవుతారు. ముఖ్యంగా రాష్ట్రానికి ఆర్థిక సహాయం, ఏపీలో రక్షణ ఉత్పత్తుల ఏర్పాట్లపై, అర్బన్ డెవలప్‌మెంట్, గ్రీన్ ఎనర్జీ, పోలీసింగ్, ఐటీ హబ్ ఏర్పాట్లపై చర్చించనున్నట్లు వార్తలో వెల్లడించారు.

# కాల్ సెంటర్ ముసుగులో సైబర్ నేరాలు- నెలకు రూ.15 కోట్ల నుంచి రూ.20కోట్లు




ఆంధ్ర ప్రదేశ్ నివాస్ న్యూస్ మే 23

అచ్యుతాపురం కేంద్రంగా రెండేళ్ల నుంచి కాల్ సెంటర్ నిర్వహణ- అమెరికా సహా ఇతర దేశాల ప్రజలే లక్ష్యంగా మోసాలు రాష్ట్రవ్యాప్తంగా సైబర్ నేరగాళ్లు చెలరేగి పోతున్నారు. వివిధ రకాలుగా మోసగించి రూ.కోట్లు దోచేస్తున్నారు. కష్టపడి పని చెయ్యకుండా ప్రజలను మోసం చేసి జల్సాగా జీవితాన్ని గడుపుతున్నారు కొందరు సైబర్ నేరగాళ్లు. అనకాపల్లి జిల్లా అచ్యుతాపురం కాల్‌సెంటర్ ద్వారా అమెరికా వాసులను లక్ష్యంగా చేసుకొని సైబర్ నేరాలకు పాల్పడిన ముఠాను అరెస్టు చేసినట్టు ఎస్పీ తుహిన్ సిన్హా తెలిపారు. ఉత్తరాది రాష్ట్రాలకు చెందిన వ్యక్తులు అచ్యుతాపురం కేంద్రంగా రెండేళ్ల నుంచి కాల్ సెంటర్ నిర్వహిస్తూ అమెరికా సహా ఇతర దేశాల ప్రజలే లక్ష్యంగా మోసాలకు పాల్పడుతున్నట్టు దర్యాప్తులో తేలిందన్నారు. నెలకు రూ.15 కోట్ల నుంచి రూ.20కోట్ల వరకు సైబర్ మోసాలకు పాల్పడుతున్నట్టు గుర్తించారు. అచ్యుతాపురం కాల్‌సెంటర్‌లో 200 నుంచి 250 మంది వరకు పని చేస్తున్నట్టు జిల్లా ఎస్పీ తెలిపారు. కాల్‌సెంటర్ల ముసుగులో సైబర్ మోసాలకు పాల్పడుతున్న 33 మందిని అరెస్టు చేశామన్నారు. నిందితుల నుంచి రూ.3లక్షలు స్వాధీనం చేసుకున్నట్టు తెలిపారు. కాల్ సెంటర్‌కు సంబంధించి దేశ వ్యాప్తంగా ఉన్న నిందితులను పట్టుకునేందుకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసినట్టు చెప్పారు. కేంద్ర ప్రభుత్వం సహకారంతో పాటు సీఐడీ అధికారుల సాయంతో ఈ వ్యవహారంలో ప్రమేయం ఉన్న వారిపై చర్యలు తీసుకుంటామని ఎస్పీ తుహిన్ సిన్హా వెల్లడించారు.

# మహారాష్ట్ర గడ్చిరోలి అడవుల్లో ఎదురు కాల్పులు



చత్తీస్ ఘడ్ హైదరాబాద్ నివాస్ న్యూస్ మే 23

మహారాష్ట్ర - ఛత్తీస్‌గఢ్ సరిహద్దులో శుక్రవారం జరిగిన ఎన్‌కౌంటర్‌లో నలుగురు మావోయిస్టులు మృతి చెందారు. పోలీస్ స్పెషల్ కమాండో సీ-60 సి ఆర్ పి ఎఫ్, సంయుక్తంగా గడ్చిరోలి, జిల్లాలో ఆపరేషన్ చేపట్టినట్లు పోలీస్ అధికారులు వెల్లడించారు. కవండే ప్రాంతంలో బేస్ సమీపంలో మావోయిస్టులు ఉన్నట్లు అందిన సమాచారం ఆధారంగా ప్రవారము ఆపరేషన్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అందిన విశ్వసనీయ నిఘా ఆధారంగా, అదనపు ఎస్పీ రమేష్ మరియు 12 సీ60 పార్టీలు (300 కమాండోలు సీఆర్‌పీఎఫ్ నేతృత్వంలోని ఒక ఆపరేషన్ గురువారం నుంచి ప్రారంభించారు. కవాండే , నెల్గుండ నుండి ఇంద్రావతి ఒడ్డు వైపు భారీ వర్షం కురుస్తున్న సమయం లో సెర్చ్ ఆపరేషన్ మొద లుపెట్టారు.శుక్రవారం ఉదయం కార్డన్ వేసి నది ఒడ్డున సోదాలు చేస్తుం డగా, మావోయిస్టులు సీ60 కమాండోలపై విచక్షణా రహితంగా కాల్పులు జరపడం ప్రారంభించారు, దీంతో పోలీసులు ఎదురు కాల్పులు ప్రారంభించారు. దాదాపు రెండు గంటల పాటు అడపాదడపా కాల్పులు కొనసాగాయి. ఈ ప్రాంతంలో పోలీసుల జరిపిన సోదాల్లో నలుగురు మావోయిస్టుల మృతదే హాలు, ఒక ఆటోమేటిక్ సెల్ఫ్ లోడింగ్ రైఫిల్, రెండు .303 రైఫిల్ మరియు ఒక భార్మర్ ను స్వాధీనం చేసుకున్నారు. దీనితో పాటు, వాకీ టాకీలు, క్యాంపింగ్ సామగ్రి, నక్సల్ సాహిత్యం మొదలైనవి సంఘటనా స్థలం నుండి స్వాధీనం చేసుకున్నారు. మిగిలిన మావోయిస్టుల కోసం సెర్చ్ ఆపరేషన్ కొనసాగుతోందని పోలీసులు తెలిపారు.

# మైసూర్ పాక్ లో పాకుని తీసేసి కొత్త పేరు పెట్టిన వ్యాపారి




హైదరాబాద్ నివాస్ న్యూస్ మే 23

పహల్గాం ఉగ్ర దాడి, ఆపరేషన్ సిందూర్ నేపథ్యంలో పాకిస్థాన్‌పై యావత్ భారతీయులు తీవ్ర ఆగ్రహంతో ఉన్నారు. ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తోన్న ఆ దేశాన్ని అంతర్జాతీయ సమాజంలో ఏకాకిని చేయాలన్న డిమాండ్లు వినిపించాయి. ఇదే సమయంలో నెట్టింట మరో చర్చ మొదలైంది. మైసూర్‌పాక్ పేరును మార్చాలని కొందరు సోషల్‌మీడియాలో ప్రతిపాదనలు చేశారు. కొందరైతే మరో అడుగు ముందుకేసి దీనిపై మీమ్స్ కూడా చేశారు. ఈ డిమాండ్ ఓ వ్యాపారికి బాగా నచ్చేసింది. అందుకే తమ దుకాణంలో విక్రయించే స్వీట్లలో 'పాక్' పదాన్ని తీసేసి కొత్త పేర్లు పెట్టారు. మైసూర్ పాక్ ను 'మైసూర్ శ్రీ'గా మార్చేశారు. రాజస్థాన్‌లోని జైపుర్‌లో గల ప్రముఖ 'త్యోహార్ స్వీట్స్' యజమాని ఈమేరకు తమ దుకాణంలో మార్పులు చేశారు. మైసూర్ పాక్‌తో పాటు.. మోతీ పాక్, ఆమ్ పాక్, గోండ్ పాక్ పేర్లను మార్చి.. మైసూర్ శ్రీ , మోతీ శ్రీ, ఆమ్ శ్రీ, గోండ్ శ్రీ అని కొత్త పేర్లు పెట్టారు. స్వర్ణ భాషం పాక్, చాందీ భాషమ్ పాక్‌ను కూడా స్వర్ణ శ్రీ, చాందీ శ్రీగా మార్చేశారు. దీనిపై ఆ దుకాణం యజమాని అంజలీ జైన్ మాట్లాడుతూ.. "దేశభక్తి అనేది కేవలం సరిహద్దుల్లో ఉంటే సరిపోదు. ప్రతి పౌరుడికి దేశంపై ప్రేమ ఉండాలి. అందుకే మేం ఈ నిర్ణయం తీసుకున్నాం" అని తెలిపారు. వాస్తవానికి 'పాక్' అనే పదం సంస్కృతం నుంచి వచ్చింది. దానర్థం 'వండటం' అని. ఇక, కొన్ని భాషల్లో చక్కర లేదా బెల్లంతో చేసే పదార్థాన్ని కూడా పాకం అని పిలుస్తాం. ఇక్కడ ఈ పదానికి పాకిస్థాన్‌తో సంబంధం లేకపోయినప్పటికీ.. దాన్ని పలికే శబ్దం ఆ దేశాన్ని గుర్తుచేసేలా ఉండటంతోనే పేరు మార్చినట్లు అంజలీ జైన్ తెలిపారు. 'శ్రీ' అనే పదం శుభానికి సూచికగా పెట్టినట్లు పేర్కొన్నారు.

# ఆలయ సమగ్ర అభివృద్ధికి కృషి



నివాస్ న్యూస్ ప్రతినిధి

ఆత్రేయపురం : వాడపల్లి వెంకటేశ్వర స్వామి ఆలయ సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తానని రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ కమిషనర్ కె.రామచంద్రమోహన్ అన్నారు. శుక్రవారం ఆలయాన్ని సందర్శించిన ఆయన డిసి నల్లం సూర్య చక్రధరావు, ఇంజనీరింగ్ బృందంతో యాత్రికులకు కల్పిస్తున్న సౌకర్యాలు, పార్కింగ్, ఆలయ మాడ వీధులు, శ్రీనివాస ప్రాంగణం, కోనేరు పనులు పరిశీలించారు. అనంతరం స్థానిక ఎంఎల్ఎ బండారు సత్యానందరావు తో ఆలయ అభివృద్ధి మాస్టర్ ప్లాన్‌పై చర్చించారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడారు. ప్రతి శనివారం 70 వేలకు పైబడి యాత్రికులు స్వామివారిని దర్శించుకునేందుకు వస్తున్నారని అన్నారు. యాత్రికులకు అవసరమైన సౌకర్యాలు కల్పించేందుకు ప్రణాళిక సిద్ధం చేసి మాస్టర్ ప్లాన్ తయారు చేసినట్టు తెలిపారు. యాత్రికులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా తాత్కాలిక ఏర్పాట్లు చేస్తున్నామని వివరించారు. యాత్రికులు విశ్రాంతి తీసుకునేందుకు డార్మెంటరీ ఏర్పాటు చేసి 50 పడకగదులు నిర్మిస్తామన్నారు. ఈ పనులు చేసేందుకు వారం రోజుల్లో టెండర్లు పిలుస్తామని తెలిపారు. ఎంఎల్ఎ సత్యానందరావు మాట్లాడుతూ యాత్రికుల సౌకర్యార్థం రూ.1.30 కోట్లతో డార్మెంటరీ, అన్నదాన భవన నిర్మాణ పనులు పున్నప్రారం భిస్తామన్నారు. యాత్రికుల రద్దీ కనుగుణంగా కంపార్ట్మెంట్లు నిర్మించి యాత్రికులు విశ్రాంతి తీసుకునేలా చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన తెలిపారు. యాత్రికులు సౌకర్యార్థం స్థల సేకరణ చేస్తున్నామని, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు వాడపల్లి ఆలయ అభివృద్ధి గురించి క్యాబినెట్లో చర్చించారని ఆయన గుర్తు చేశారు. ఎస్‌సి పేట నుంచి ఊబలంక వరకు ఏటి గట్టును అభివృద్ధి చేస్తామని తెలిపారు.

# ఏపీలో జూన్ 1న కానిస్టేబుల్ ఉద్యోగాలకు తుది రాత పరీక్ష



**అమరావతి నివాస్ న్యూస్ మే 23**

ఏపీలో కానిస్టేబుల్ ఉద్యోగాలకు జూన్ 1వ తేదీన తుది రాత పరీక్ష నిర్వహించనున్నట్లు రాష్ట్ర స్థాయి పోలీసు నియామక బోర్డు చైర్మన్ రాజీవ్ కుమార్ మీనా తెలిపారు. ఉ.10 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు పరీక్ష ఉంటుందన్నారు. కాకినాడ, గుంటూరు, విశాఖ, తిరుపతి, కర్నూలులో పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. కాగా, ఇవాళ సాయంత్రం 5 గంటలకు http://slprb.ap.gov.in వెబ్సైట్ నుంచి హాల్టికెట్లు డౌన్లోడ్ చేసుకోవచ్చు.

# ఏసీబీ వలలో మరో అవినీతి అధికారిలి పలాసలో లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కిన తూనికలు కొలతలు ఇన్స్పెక్టర్



**హైదరాబాద్ నివాస్ న్యూస్ మే 23**

పలాసలో తూనికలు కొలతలు శాఖ కార్యాలయంలో గురువారం సాయంత్రం ఏసీబీ అధికారులు దాడులు నిర్వహించారు శ్రీకాకుళం ఏసీబీ డిఎస్పి రమణమూర్తి ఆధ్వర్యంలో దాడులు ఈ దాడుల్లో ఇన్స్పెక్టర్ శ్రీధర్ 14 మండలాలకు చెందిన పలువురు వ్యాపారుల నుంచి రూ. 1.78 లక్షలు లంచం తీసుకుంటుండగా రెడ్ హ్యాండెడ్ గా పట్టుబడ్డారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి శుక్రవారం ఏసీబీ కోర్టులో శ్రీధర్ ను ప్రవేశ పెడుతున్నట్లు డి.ఎస్.పి మీడియాతో తెలిపారు.


# భోగాపురం విమానాశ్రయానికి 500 ఎకరాలు కేటాయింపు



**విజయనగరం నివాస్ న్యూస్ మే 23**

భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం నిర్మాణంలో భాగంగా నగర అభివృద్ధికి 500 ఎకరాల భూమిని కేటాయిస్తూ రాష్ట్ర ప్రభుత్వం గురువారం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ విమానాశ్రయ అభివృద్ధికి మొత్తం 1,783 ఎకరాలు, జాతీయ రహదారి అనుసంధానానికి 92ఎకరాలు, కార్గో ఏరియాకు 83.5 ఎకరాలు, ఉత్తర టెర్మినల్ భవనానికి 98 ఎకరాలు, విమానాశ్రయ సరిహద్దుకు 494ఎకరాలు, నివాస ప్రాంతాలు, ఇతర అవసరాలకు 201 ఎకరాలు కేటాయించాలని నిర్ణయించారు.

# విశాఖ స్టీల్ ప్లాంట్లో అగ్ని ప్రమాదం



**విశాఖపట్నం నివాస్ న్యూస్ మే 23**

విశాఖ స్టీల్ ప్లాంట్లో అగ్ని ప్రమాదం జరిగింది. ఈ రోజు (శుక్రవారం) ఉదయం ఎస్ఎంఎస్-2లో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. ఘటనాస్థలికి చేరుకున్న అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపు చేస్తున్నారు. ఈ అగ్ని ప్రమాదానికి గల కారణాలు తెలియాల్సి ఉంది.

# సంధ్య థియేటర్ ఘటనపై సీవీ ఆనంద్‌కు నోటీసులు జారీ చేసిన నేషనల్ హ్యూమన్ రైట్స్ కమిషన్




**హైదరాబాద్ నివాస్ న్యూస్ మే 23**

సంధ్య థియేటర్ లో పుష్పా సినిమా విడుదల సమయంలో జరిగిన తొక్కిసలాటకు సంబంధించిన పూర్తి నివేదికను అడజేయాలని జనవరిలో పోలీసులను ఆదేశించిన హ్యూమన్ రైట్స్ కమిషన్ పోలీసులు ఇచ్చిన నివేదికలో సరైన వివరాలు లేవని, పోలీస్ స్టేషన్ కు సమీపంలో డీజేలు, ఇంత హంగామా జరుగుతుంటే పోలీసులు ఏం చేస్తున్నారని నిలదీసిన కమిషన్ అల్లు అర్జున్ రావడం వల్లనే తొక్కిసలాట జరిగిందని, లాఠీ ఛార్జ్ చేయలేదని నివేదికలో పేర్కొన్న పోలీసులు అసలు స్పెషల్ షోకు అనుమతి ఇవ్వనప్పుడు అల్లు అర్జున్ థియేటర్ కి ఎలా వస్తారంటూ ఆగ్రహం వ్యక్తం చేసిన నేషనల్ హ్యూమన్ రైట్స్ కమిషన్


# ఏపీలో మినీ అంగన్వాడీల ఉన్నతీకరణ



**అమరావతి నివాస్ న్యూస్ మే 23**

ఏపీలో అంగన్వాడీల ఉన్నతీకరణ కోసం ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. అంగన్వాడీ కార్యకర్తలు ఏళ్లుగా పోరాటం చేస్తున్నా మినీ అంగన్వాడీలను మెయిన్ అంగన్వాడీలుగా మార్చాలనే ప్రధాన డిమాండ్ అమలు దిశగా ప్రతిపాదనలు సిద్ధం చేసింది. ఇటీవల మహిళా శిశు సంక్షేమ శాఖపై సమీక్ష సందర్భంగా ఈ హామీ అమలు పై చర్యలు తీసుకోవాలని రాష్ట్ర నారా ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులను ఆదేశించారు.

# ఎంపీ డీకే అరుణకు కేంద్రం కీలక బాధ్యతలు



**హైదరాబాద్ నివాస్ న్యూస్ మే 23**

ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా కన్సల్టేటివ్ కమిటీ తెలంగాణ ఛైర్ పర్సన్‌గా డీకే అరుణఅధికారిక ఉత్తర్వులు జారీ చేసిన పార్లమెంట్ వ్యవహారాల శాఖ.

# బీజేపీని టార్గెట్ చేస్తున్నారా డాక్టర్ లేఖలో కవిత



**హైదరాబాద్ నివాస్ న్యూస్ మే 23**

తెలంగాణ తన తండ్రి కెసిఆర్కి కవిత 7 బీజేఎల్పీ సభ్యులు లేఖ రాశారని చెప్పారు. తొలినాళ్లలో 3 బీజేపీ సభ్యులు అనుమానాలు వ్యక్తం చేయగా, తర్వాత 4 మంది సభ్యులు స్పందించారు. బీజేపీకి చెందిన 2 మంది ఎంపీలు, మార్పాటుగా లేఖ రాసినట్లు పేర్కొంటూ ఇది బీజేపీ కుట్రగా ఉందని కవిత అన్నారు. ఆమె లేఖలో "మీరు బీజేపీని ఇంకొంచెం టార్గెట్ చేయాలనుకుంటున్నారా డాక్టర్. నేను బాద్యుడ్నా?" అని పేర్కొన్నట్లు ఉంది. ఇది ఇప్పుడు రాష్ట్ర రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారింది.

# కొడాలి నానిపై లుకౌట్ నోటీసులు కదలికల పై పోలీసుల నిఘా

**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ మే 23**

ఉత్తర్వులు జారీ చేసిన కృష్ణా జిల్లా ఎస్పీ గంగాధర్ నాని అక్రమాలపై విజిలెన్స్ విచారణ నేపథ్యంలో చర్యలు దేశం విడిచి వెళ్లకుండా చూడాలని డీజీపీకి టీడీపీ ఫిర్యాదు అనారోగ్యం పేరుతో అమెరికాకు వెళ్లే యత్నం చేస్తున్నారని ఆరోపణ నాని పాస్‌పోర్టు సీజ్ చేయాలని టీడీపీ నేత కనపర్తి డిమాండ్ రాష్ట్ర రాజకీయాల్లో మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. మాజీ మంత్రి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత కొడాలి నానిపై తాజాగా లుకౌట్ నోటీసులు జారీ అయ్యాయి. కృష్ణా జిల్లా ఎస్పీ గంగాధర్ ఈ నోటీసులను జారీ చేసినట్లు తెలుస్తోంది. కొడాలి నానిపై అక్రమాలకు సంబంధించి విజిలెన్స్ విచారణ కొనసాగుతున్న నేపథ్యంలో ఆయన కదలికలపై నిఘా ఉంచాలంటూ తెలుగుదేశం పార్టీ చేసిన ఫిర్యాదు మేరకు ఈ చర్యలు తీసుకున్నట్లు సమాచారం. పలు అక్రమాలకు పాల్పడ్డారనే ఆరోపణలపై కొడాలి నానిపై విజిలెన్స్ విచారణ జరుగుతోంది. ఈ క్రమంలో ఆయన అనారోగ్య సమస్యలను కారణంగా చూపి అమెరికా వెళ్లేందుకు ప్రయత్నాలు చేస్తున్నారని తెలుగుదేశం పార్టీ ఆరోపించింది. ఈ మేరకు టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కనపర్తి శ్రీనివాసరావు రాష్ట్ర డీజీపీకి ఫిర్యాదు చేశారు. కొడాలి నాని విదేశాలకు వెళ్లకుండా నిరోధించాలని, తక్షణమే ఆయన



పాస్‌పోర్టును స్వాధీనం చేసుకోవాలని ఫిర్యాదులో కోరారు. టీడీపీ ఫిర్యాదును పరిగణనలోకి తీసుకున్న ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు కొడాలి నానిపై కృష్ణా జిల్లా ఎస్పీ గంగాధర్ లుకౌట్ నోటీసులు జారీ చేసినట్లు తెలుస్తోంది. ఈ నోటీసుల ప్రకారం విమానాశ్రయాలు, ఓడరేవులు, ఇతర సరిహద్దు చెక్‌పోస్టుల వద్ద అధికారులు అప్రమత్తంగా ఉండి, కొడాలి నాని దేశం విడిచి వెళ్లకుండా చర్యలు తీసుకుంటారు. ఆయన కదలికలపై నిరంతరం నిఘా ఉంచుతారు.

# నక్సల్ బరిలో షాద్ నగర్ యువతి

**పోలీస్ ఎన్ కౌంటర్ కన్నుమూసిన విజయలక్ష్మి అలియాస్ భూమిక**

**12 ఏళ్లుగా అజ్ఞాతంలోనే**

**ఉద్యమాలకు ఆకర్షితురాలై వెళ్లి మృత్యువు ఒడిలోకి**

**సొంతూరు కేశంపేట మండలం వేములనర్వ**





**హైదరాబాద్ నివాస్ న్యూస్ మీ 23**

ఉన్నత చదువులకు హైదరాబాద్ వెళ్లిన యువతి అక్కడి నుంచే అన్నల ఉద్యమబాట పట్టింది. పన్నెండు ఏళ్లుగా అజ్ఞాతంలోనే ఉండి ఛత్తీస్గడ్ లో జరిగిన ఎన్ కౌంటర్ లో కన్నుమూసింది. ఆమె రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గంలోని కేశంపేట మండలం వేములనర్వ గ్రామానికి చెందిన వన్నాడ విజయలక్ష్మి అలియాస్ భూమిక. గ్రామంలోని వన్నాడ సాయిలు గౌడ్ మొదటి భార్య రాధమ్మకు ముగ్గురు అడపిల్లలు. విజయలక్ష్మి మూడో సంతానం. విజయలక్ష్మి పుట్టిన ఏడాదికి పాము కాటుకు గురై రాధమ్మ మృతి చెందింది. విజయలక్ష్మి కేశంపేటలోని ప్రభుత్వ పాఠశాలలో పదో తరగతి వరకు చదివింది. అనంతరం అక్కడే ప్రైవేట్ పాఠశాలలో ఇంటర్మీడియెట్ పూర్తి చేసింది. డిగ్రీ మహబూబ్ నగర్లోని ప్రభుత్వ ఎన్టీఆర్ మహిళ కళాశాలలో చదివింది. అనంతరం నిజాం కళాశాలలో ఎల్ఎల్ బి చేస్తున్న సమయంలో ఉద్యమాల పట్ల ఆకర్షితురాలై ఉద్యమబాట పట్టిం ది. అప్పటి నుంచి కుటుంబ బంధాలను తెంచుకుంది. ఉద్యమంలోకి వెళ్లిన తర్వాత విజయలక్ష్మితో ఎప్పుడూ మాట్లాడలేదని, గ్రామంలోకి రాలేదని కుటుంబ సభ్యులు తెలిపారు. చదువుకుంటున్న సమయంలో గ్రామంలో చిన్నపిల్లలకు ఉచితంగా ట్యూషన్లు చెప్పినట్టు గ్రామస్తులు తెలిపారు.

**షాక్ లో గ్రామస్తులు..**

విజయలక్ష్మి పన్నెండేళ్ల క్రితం గ్రామాన్ని వదిలి తిరిగి రాకుండా అజ్ఞాతంలోకి వెళ్లిపోయింది. ఎక్కడో చత్తిస్గడ్ రాష్ట్రంలో జరిగిన ఆపరేషన్ కగార్ లో మృత్యుపాలైయిందని తెలిసి గ్రామస్తులు ఆశ్చర్యానికి గురయ్యారు. ఇన్నాళ్లు ఎక్కడ ఉందో ఏం చేస్తుందో తెలియక విజయలక్ష్మి గురించి కుటుంబ సభ్యులు గ్రామస్తులు ఏనాడో మర్చిపోయారు. మళ్లీ ఈనాటికి నక్సల్ బరిలో ఉంటూ ఉద్యమాల కోసమే ఊపిరి పోయిందన్న సమాచారం తెలుసుకుని గ్రామస్తులు షాక్ కు గురయ్యారు..

# మున్సిపాల్టీలో గ్రామాల విలీన సమస్యకు త్వరలో పరిష్కారం



**నివాస్ న్యూస్ ప్రతినిధి**

చిలకలూరిపేట : గణపవరం, పసుమర్రు. మానుకొండవారిపాలెం గ్రామాలు మున్సిపాల్టీలో విలీనంపై రెండు మూడు నెలల్లో పరిష్కారం లభిస్తుందని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ కమిషనర్ మైలవరపు కృష్ణతేజ చెప్పారు. గణపవరం గ్రామాన్ని ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావుతో కలిసి ఆయన శుక్రవారం సందర్శించారు. గ్రామంలో మరమ్మత్తులకు గురైన తాగునీటి ఫిల్టర్‌ను పరిశీలించి మరమ్మతు కోసం రూ.32 లక్షలు ఖర్చవుతుందని అంచనా వేశారు. అయితే గ్రామాలు మున్సిపాల్టీలో విలీనంపై కోర్టు స్టే కారణంగా నిధులు విడుదల కావటం లేదని, పన్నుల ద్వారా వచ్చిన ఆదాయం సిబ్బంది జీతభత్యాలకే సరిపోతోందని పంచాయతీ కార్యదర్శి మారుతీబాబు వివరించారు. కృష్ణతేజ స్పందిస్తూ రూ.32 లక్షల్లో మూడోంతులు జెడ్పి ద్వారా విడుదల చేయిస్తామని, మిగతా మొత్తాన్ని మండల పరిషత్ విధుల నుండి విడుదల చేయాలని ఎంపిడిఓ స్వరూపరాణిని ఆదేశించారు. మూడు గ్రామాల్లో ఎదుర్కొంటున్న సమస్యలను స్థానిక నాయకులు వివరించారు. మానుకొండవారిపాలెం వాటర్‌ట్యాంక్ కూలిపోయే దశలో ఉందని చెప్పగా నూతన ట్యాంక్ నిర్మాణానికి ఆదేశించారు. గణపవరంలో కూలీలు ఉపాధి హామీ పనులు కోల్పోయారని, ఈ మూడు గ్రామాల్లో కొత్త రేషన్కార్డులు జారీ, మార్పులు, చేర్పులకు లాగిన్లు ఓపెన్ కావటం లేదని స్థానికులు తెలిపారు. గణపవరం పంచాయతీలో పర్మినెంట్ అయిన అరుగురు సిబ్బందికి, తొమ్మిది నెలలుగా వేతనాలు రావటం లేదన్నారు. గణపవరం జెడ్పి పాఠశాల సమీపంలోని అంబేద్కర్ కాలనీకి వెళ్లే మార్గంలో రోడ్డుకు తమ స్వంత భూమి కొంత పోతుందని, నష్టపరిహారం ఇప్పించాలని శివకుమార్ కోరగా అంచనా రూపొందించాలని పంచాయతీ అధికారులను కృష్ణతేజ ఆదేశించారు. కార్యక్రమంలో జెడ్పి సిఇఒ జ్యోతిబసు, డిపిఒ నాగేశ్వరనాయక్, తహశీల్దార్ రమణ, ఆర్‌డబ్ల్యూఎస్ ఎఇ అనంతరాజు, శ్రీనివాసరావు, కౌన్సిలర్లు జి.శ్రీనివాసరావు, జె.సుబ్బారావు, నాయకులు వెంకటేశ్వర్లు, హనుమంతరావు, అచ్చయ్య, శ్రీనివాసరావు, సదాశివరావు, మధన్‌మోహన్ పాల్గొన్నారు.

# జూన్ చివర్లో జులై మొదట్లో పంచాయతీ ఎన్నికలు రెడీగా ఉన్న ఎన్నికల సంఘం

హైదరాబాద్ నిబాస్ న్యూస్ మే 23

కసరత్తు చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం.. రెడీగా ఉన్న ఎన్నికల సంఘం ఆ వెంటనే వరుసగా ఎంపీటీసీ, జెడ్పీటీసీ,మున్సిపాల్టీలకు కూడా.. తాజాగా పంచాయతీలకు రూ.153 కోట్ల పెండింగ్ బిల్లులు క్లియర్‌ల త్వరలో దాదాపు రూ.300 కోట్లు కూడా రిలీజ్ జూన్ 2 నుంచి రాజీవ్ యువవికాసం.. అదే నెలలో కొత్త రేషన్ కార్డులు ఇప్పటికే సీఎం జిల్లాల పర్యటనలు, నియోజకవర్గాల వారీగా ఎమ్మెల్యేలతో భేటీలు ఇవన్నీ స్థానిక ఎన్నికల నిర్వహణలో భాగమేనని టాక్ పార్టీపరంగా 42% రిజర్వేషన్లతో ముందుకెళ్లాలని ఆలోచన హైదరాబాద్, పంచాయతీ ఎన్నికల నిర్వహణకు రాష్ట్ర ప్రభుత్వం అడుగులు వేస్తున్నది. జూన్ చివరి వారంలో లేదా జులై ప్రారంభంలో ఎన్నికలు జరపాలని ప్లాన్ చేస్తున్నది. దీనికి కొనసాగింపుగా ఎంపీటీసీ, జెడ్పీటీసీ, మున్సిపల్ ఎన్నికలు కూడా వరుసగా చేపట్టాలని ఆలోచిస్తున్నది. గ్రామ పంచాయతీలకు సంబంధించిన కొన్ని పెండింగ్ బిల్లులను తాజాగా క్లియర్ చేయడం, మరికొన్నింటిని త్వరలోనే క్లియర్ చేసేందుకు ఏర్పాట్లు చేస్తుండడం, జూన్ 2 నుంచి 'రాజీవ్ యువ వికాసం' స్కీమ్ ప్రారంభిస్తుండటం, అదే నెలలో వీలైనంత మందికి రేషన్ కార్డులు పంపిణీ చేయాలని నిర్ణయించడం వంటి చర్యలన్నీ ఎన్నికల సన్నాహాల్లో భాగమేనన్న ప్రచారం జరుగుతున్నది. మరోవైపు ఇప్పటికే జిల్లాల పర్యటనలు కొనసాగిస్తున్న సీఎం రేవంత్రెడ్డి.. నియోజకవర్గాల వారీగా ఎమ్మెల్యేలతో వన్ టు వన్ మాట్లాడుతున్నారు. ఇది కూడా ఎన్నికల సన్నద్ధతలోనే భాగమేనని రాజకీయ, అధికార వర్గాల్లో చర్చ జరుగుతున్నది. ఎన్నికల నిర్వహణపై ఉన్నతాధికారులకు సర్కార్ నుంచి స్పష్టమైన ఆదేశాలు అందినట్లు సమాచారం. పంచాయతీ ఎన్నికలకు రెడీ అవుతున్న రాష్ట్ర సర్కారు.. ఆ దిశగా కార్యాచరణ ప్రారంభించింది. పెండింగ్ బిల్లుల క్లియరెన్స్, రాజీవ్ యువ వికాసం, రేషన్ కార్డుల పంపిణీ వంటి కార్యక్రమాలతో ప్రజల్లో విశ్వాసం నింపే ప్రయత్నం చేస్తున్నది. పంచాయతీలకు రావాల్సిన పెండింగ్ బిల్లుల్లో తాజాగా రూ.153 కోట్లను విడుదల చేసింది. మరికొన్ని పెండింగ్ బకాయిలు దాదాపు రూ.300 కోట్లను కూడా త్వరలో రిలీజ్ చేయనున్నట్లు అధికారవర్గాల ద్వారా తెలిసింది. ఇదంతా ఎన్నికల సన్నాహాల్లో భాగమేనన్న ప్రచారం జరుగుతున్నది. మరోవైపు యువతకు స్వయం ఉపాధి కోసం 'రాజీవ్ యువ వికాసం' కార్యక్రమాన్ని జూన్ 2 నుంచి ప్రారంభించనుంది. 5 లక్షల మందికి దీనితో లబ్ధి చేకూరనుంది. ఇందులో స్థానిక యువతతో పాటు కాంగ్రెస్ కేడర్కు ప్రయోజనం దక్కనుంది. జూన్ నెలలోనే వీలైనంత మంది అర్హులకు రేషన్ కార్డులు పంపిణీ చేయాలని కూడా ప్రభుత్వం నిర్ణయించింది. పెండింగ్ రైతు భరోసాను కూడా ఈ నెల చివరి వారం నుంచి రైతుల ఖాతాల్లో జమ చేయాలని భావిస్తున్నది.

సీఎం జిల్లాల పర్యటనలు ఎమ్మెల్యేలతో భేటీలు

జిల్లాల్లో ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి వరుస పర్యటనలు, నియోజకవర్గాల వారీగా ఎమ్మెల్యేలతో భేటీలు కొనసాగుతున్నాయి. ఇవి కూడా స్థానిక ఎన్నికల సన్నాహాల్లో భాగమేనన్న చర్చ జరుగుతున్నది. కొన్ని వారాలుగా సీఎం వివిధ జిల్లాల్లో పర్యటిస్తూ, అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేస్తున్నారు. ఆయా నియోజకవర్గాల ఎమ్మెల్యేల ద్వారా స్థానిక సమస్యలను తెలుసుకొని పరిష్కారానికి హామీ ఇస్తున్నారు. ఎమ్మెల్యేలతో జరిగిన భేటీల్లోనూ ఎన్నికల సన్నద్ధత, స్థానిక నాయకులతో సమన్వయం, ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన సందేశాల గురించి ప్రస్తావిస్తున్నారు. జూన్ చివరలో లేదా జులై మొదటివారంలో స్థానిక ఎన్నికలు ఉంటాయని ఈ సమావేశాల్లో ప్రస్తావనకు వచ్చినట్లు చర్చ జరుగుతున్నది. మంత్రులు, ఎమ్మెల్యేలు కూడా వివిధ అభివృద్ధి, పార్టీ కార్యక్రమాలతో నియోజకవర్గాల్లో పర్యటిస్తున్నారు.

ఎన్నికల ఆలస్యం

గ్రామ పంచాయతీల పాలకవర్గాల గడువు గతేడాది ఫిబ్రవరిలోనే ముగియగా.. దాదాపు ఏడాదిన్నరగా ఎన్నికలు జరగకపోవడంతో కేంద్రం నుంచి వచ్చే 15వ ఆర్థిక సంఘం నిధులు రూ.1,600 కోట్లకు పైగా ఆగిపోయాయి. పాలకవర్గాలు ఎన్నికైతేనే ఈ నిధులు వస్తాయి. ఇక మండల పరిషత్, జిల్లా పరిషత్ పాలకవర్గాల గడువు నిరుడు జులై మొదటి వారంలో.. మున్సిపాలిటీలు, కార్పొరేషన్ల గడువు గత నెలలోనే ముగిశాయి. వీటికి కూడా ఫైనాన్స్ కమిషన్ నిధులు ఆగిపోయాయి. ప్రస్తుతం అన్నిచోట్లా ఇన్చార్జ్?ల పాలన నడుస్తున్నది. ఒక అధికారి ఐదారు పంచాయతీలు, మండలాలు లేదా మున్సి పాలిటీలను పర్యవేక్షిస్తుండటంతో అభివృద్ధి పనులకు




ఇబ్బందులు ఎదురవుతున్నాయి. కాగా, కాంగ్రెస్ పార్టీ పదేండ్ల తర్వాత అధికారంలోకి రావడంతో గ్రామాల్లోని పార్టీ కార్యకర్తలు స్థానిక పదవులపై ఎన్నో ఆశలు పెట్టుకున్నారు.ముఖ్యంగా సర్పంచ్, ఎంపీటీసీ, జెడ్పీటీసీ,ఎంపీపీ లాంటి పదవులు దక్కితే పార్టీ మరింత బలపడుతుందని కాంగ్రె స్ పెద్దలు భావిస్తున్నారు. ఈ పరిస్థితులన్నింటి నేపథ్యంలో.. జూన్ చివరి వారంలో లేదా జులై మొదటి వారం నుంచి స్థానిక ఎన్నికలు నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధమవుతున్నట్లు తెలుస్తున్నది.

ఎన్నికల తేదీలపై మూడు ప్రతిపాదనలు

స్థానిక ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించే బిల్లులు రాష్ట్రపతి దగ్గర పెండింగ్లో ఉంది. ఇటీవల కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా కులగణనకు నిర్ణయం తీసుకున్నందున రాష్ట్ర బిల్లులకు ఆమోదం లభిస్తుందా లేదా ? అన్నది ప్రశ్నార్థకంగా మారింది. మరోవైపు గ్రామాల్లో సర్పంచ్లు లేక ఏడాదిన్నర కావస్తున్నది. దీంతో కొన్ని నెలలుగా ఫైనాన్స్ కమిషన్ నిధులు ఆగిపోయి, పల్లెల్లో అభివృద్ధి పనులకు ఆటంకాలు ఏర్పడుతున్నాయి. పరిస్థితి ఇలాగే కొనసాగితే వ్యతిరేకత వచ్చే ప్రమాదం ఉందని రాష్ట్ర ప్రభుత్వానికి ఇంటెలిజెన్స్ వర్గాలు నివేదించినట్లు తెలిసింది. ఈ నేపథ్యంలోనే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ పరంగా 42 శాతం రిజర్వేషన్లతో ముందుకెళ్లాలని సర్కార్ భావిస్తున్నట్లు విశ్వసనీయవర్గాల సమాచారం. అధికారులు ఏయే తేదీల్లో ఎన్నికలు నిర్వహించాలనే దానిపై రాష్ట్ర ప్రభుత్వానికి మూడు ప్రతిపాదనలను అందజేసినట్లు తెలుస్తున్నది. జూన్ చివరలో, జులై మొదటివారంలో పంచాయతీ ఎన్నికలు పూర్తి చేయడం.. ఆ తరువాత వెంటనే ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలకు వెళ్లడం లాంటివి ఇందులో ఉన్నాయి. ఒకవేళ ముందుగా ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలు అయితే.. ఆ తర్వాత పంచాయతీ ఎన్నికలు పెట్టాలనే ప్రపోజల్ కూడా ఇందులో ఉంది. మరోవైపు ఇప్పటికే స్థానిక ఎన్నికలకు అన్నివిధాలా సిద్ధమైన రాష్ట్ర ఎన్నికల సంఘం.. ఎలక్షన్ డేట్స్, రిజర్వేషన్ల కోసం ఎదురుచూస్తున్నది.

పార్టీ పరంగానే 42% రిజర్వేషన్లు

వాస్తవానికి పంచాయతీ ఎన్నికలను గతేడాదే నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం భావించింది. కానీ, అసెంబ్లీ ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పించాకే ఎన్నికలకు వెళ్లాలని నిర్ణయించింది. ఇందుకోసం సమగ్ర కుల గణన సర్వే చేపట్టింది. అనంతరం బీసీలకు విద్య, ఉద్యోగాలు, స్థానిక సంస్థల్లో 42శాతం రిజర్వేషన్లను కల్పించే బిల్లులను అసెంబ్లీలో ప్రవేశపెట్టి, ఆమోదించింది. ఇందుకు సంబంధించిన రెండు బీసీ బిల్లులు రాష్ట్రపతి దగ్గర పెండింగ్లో ఉన్నాయి. ఇటీవల కేంద్ర కేబినెట్ కూడా దేశవ్యాప్తంగా జన గణనతో పాటు కుల గణన చేసేందుకు అంగీకరించింది. ఇది పూర్తయ్యేందుకు మరో ఏడాదిన్నర సమయం పట్టే అవకాశం ఉంది. దీంతో రాష్ట్రం చేసిన కుల గణన వివరాల ఆధారంగా పంపిన స్థానిక బీసీ రిజర్వేషన్ల బిల్లులను రాష్ట్రపతి ఆమోదిస్తారా? లేదా? అన్నది ప్రశ్నార్థకంగా మారింది. ఇందుకు చాలా సమయం పట్టే అవకాశం ఉండడంతోఈసారి పార్టీ పరంగానే బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇచ్చి స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్లాలని ప్రభుత్వం సూత్రప్రాయంగా నిర్ణయించినట్లు తెలిసింది. దీంతో తప్పని పరిస్థితుల్లో ఇతర పార్టీలు కూడా బీసీలకు అంతే మొత్తంలో రిజర్వేషన్లు ఇవ్వాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని.. దీంతోనైనా బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించినట్లు అవుతుందని కాంగ్రెస్ వర్గాలు అంటున్నాయి.

# తూటాల రాజ్యంలో తలపాలు విరిగిన విద్య కలలు !

**అభివృద్ధిపై ఆశలు అణిచిన బుల్లెట్లు! - చుంచు కుమార్**

**"మావోయిస్టులపై బుల్లెట్లు ఎందుకు..? ఆదివాసుల బతుకుల్లో వెలుగు ఎప్పుడు వస్తుంది?"**

**అఖిల భారతీయ ఎలక్ట్రానిక్ జర్నలిస్టు యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు చుంచు కుమార్ ఆవేదన**

హైదరాబాద్, ప్రతినిధి నివాస్ న్యూస్, మే 23:

దేశ ప్రజాస్వామ్య చరిత్రలో ఈ రోజులు చీకటి దశగా మిగిలిపోతున్నాయా? అడవిలో వికసించాల్సిన విద్యా దీపాల స్థానంలో బాంబుల మినుగులు కనిపిస్తున్నాయా? మావోయిస్టుల పేరుతో కేంద్ర ప్రభుత్వం చేపట్టిన సైనిక చర్యలపై తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు అఖిల భారతీయ ఎలక్ట్రానిక్ జర్నలిస్టు యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు చుంచు కుమార్.

ఆయన ప్రశ్నించారు

"పోరాటాలపై తూటాలా..? లేక అభివృద్ధిపై చర్చల పథామా?"

ఆదివాసుల జీవితం లో వెలుగులు నింపాల్సిన ప్రభుత్వం, వారి హక్కుల గురించి చర్చలు జరిపాల్సిన కేంద్రం బుల్లెట్లతో సమాధానమిచ్చే ప్రయత్నం చేస్తున్నదని విమర్శించారు.

చుంచు కుమార్ కేంద్రాన్ని 6 కీలక ప్రశ్నలతో నిలదీశారు:

1. ఆదివాసుల క్షేమం పక్కన పెట్టి తూటాలు ప్రయోగించడమే పరిష్కారమా?

హక్కుల కోసం నడుస్తున్న జీవితాలపై బాంబుల వర్షం ఎందుకు?

2. మావోయిస్టులు శత్రువులా..? లేక decades గా నిర్లక్ష్యం భరించిన శోషితుల హక్కుల పోరాట కారులా?

కార్పొరేట్ మోసాలకంటే ముప్పుగా భావించాలా?

3. కేంద్ర హామీలు ఎక్కడ..?

అవినీతి నిర్మూలన, ఉపాధి అవకాశాలు, విద్యా సదుపాయాలు – ఇవన్నీ మాటలకే పరిమితమా?

4. బుల్లెట్లు కాదు – బడులే కావాలి!

పాఠశాలలు, ఆసుపత్రులు, రోడ్ల నిర్మాణమే మౌలిక సమస్యలకు పరిష్కారం.

5. వేల కోట్ల ప్రజాధనం తూటాలకు ఎందుకు..?

అదే నిధులతో వెలుగులు నింపితే – మావోయిస్టుల అవసరం సొంతంగా తగ్గిపోతుంది కదా?



6. ప్రజాప్రతినిధులకు మావోయిస్టుల వల్ల నష్టం ఏంటో దేశ ప్రజల ముందే చెప్పాలి.

లేకపోతే ఇది రాజకీయ వ్యూహమేనన్న అనుమానం బలపడుతుంది.

"ప్రజాస్వామ్యంలో ప్రశ్నించడమే నేరమా?" అంటూ విసురుగా నిలదీశారు కుమార్.

ఆదివాసుల అభివృద్ధికి తూటాలు మార్గం కాదని, విద్య, వైద్యం, ఉపాధి అవకాశాలే వాస్తవ పరిష్కారమని స్పష్టంచేశారు.


"చీకటి రాజ్యంలో ప్రజాస్వామ్య గళాన్ని ఊపిరి ఆపుతున్నారు.

అది కాదు విద్య ద్వారా వెలుగులు నింపే సమయం ఇది!" అని దేశ ప్రజల మనసుల్లో నిద్రలేపే విధంగా హెచ్చరికలు చేశారు. వికాసం పేరిట వంచన కాదు! తూటాల కాదు తీర్పులే కావాలి! అఖిల భారతీయ ఎలక్ట్రానిక్ జర్నలిస్టు యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు చుంచు కుమార్

# గుజరాత్ కు షాక్ ఇచ్చిన లక్నో సూపర్ జెయింట్స్!

హైదరాబాద్ నివాస్ న్యూస్ మే 23

ఐపీఎల్? 2025లో భాగంగా గుజరాత్? టైటాన్స్?తో జరిగిన లఖ్?నవూ సూపర్ జెయింట్స్ ఆల్?రౌండ్? షోతో అదరగొట్టింది. 33 పరుగుల తో విజయం సాధించింది. పాయింట్ల పట్టికలో టాప్‌లో ఉన్న గుజరాత్‌కు లక్నో షాక్ ఇచ్చింది. తొలుత బ్యాటింగ్ చేసిన లఖ్?నవూ భారీ స్కోరు సాధించింది. 20 ఓవర్లలో 2 వికెట్ల నష్టానికి 235 పరుగులు చేసింది. మిచెల్ మార్ష్ (117బీ 64 బంతుల్లో 10 ఫోర్లు, 8 సిక్సులు) చెలరేగిపోయాడు. నికోలస్ పూరన్ (56బీ 27 బంతుల్లో 4 ఫోర్లు, 5 సిక్సులు) దూకుడుగా ఆడి మెరుపు అర్ధ శతకంతో దుమ్మురేపాడు. మార్క్రమ్ (36) పరుగులు చేశాడు. గుజరాత్ బౌలర్ల లో అర్షద్, సాయికిశోర్ చెరో వికెట్ తీశారు.అనంతరం భారీ లక్ష్యంతో బ్యాటింగ్‌కు దిగిన గుజరాత్ 20 ఓవర్లలో 200/9 పరుగులు చేసింది. షారుఖ్ ఖాన్ (55) టాప్ స్కోరర్?గా నిలిచాడు. లఖ్‌నవూ బౌలర్లలో విలియమ్ ఒరూర్కే 3, అవేశ్ ఖాన్ 2, ఆయుశ్ బదోనీ 2,




ఆకాశ్ మహరాజ్, షాబాజ్ అహ్మద్ చెరో వికెట్ తీశారు. లఖ్‌నవూ ఇప్పటికే ప్లే ఆఫ్స్ రేసు నుంచి ఇప్పటికే వైదొలిగింది.

# బిబీసీలకు తీపి కబురు.. స్థానిక ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్ల అమలు

హైదరాబాద్ నివాస్ న్యూస్ మే 23

తెలంగాణ స్థానిక ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేసేందుకు కాంగ్రెస్ పార్టీ సిద్ధమవుతున్నది. ఈ మేరకు ప్రభుత్వం నుంచి అధికారులకు ఆదేశాలు అందినట్లు సమాచారం. గతంలో కామారెడ్డి వేదికగా అధికార పార్టీ బీసీ డిక్లరేషన్ ప్రకటించగా.. ఇచ్చిన హామీ ప్రకారం బీసీలకు రిజర్వేషన్ల అమలుకు సబ్ కమిటీ వేస్తూనే.. ముసాయిదా బిల్లును తీసుకొచ్చింది. అసెంబ్లీలో బిల్లును ప్రవేశపెట్టి ఆమోదించింది. స్థానిక సంస్థలు, విద్యా, ఉద్యోగాల్లో రిజర్వేషన్లు కల్పిస్తూ బిల్లులను తీసుకొచ్చింది. వాటిని అసెంబ్లీలో ప్రవేశపెట్టి ఆమోదింపజేసి.. ఆ వెంటనే కేంద్రానికి పంపించింది.

సీఎం కీలక ఆదేశాలు..

మరోవైపు.. రాష్ట్రంలో స్థానిక సంస్థలకు ఎన్నికలు నిర్వహించక 16 నెలలు కావొస్తున్నది. గ్రామాల్లో పాలకవర్గాలు లేక పాలన అస్తవ్యస్తంగా తయారైంది. పంచాయతీల పదవీ కాలం 2024 జనవరి 31న.. జిల్లా, మండల పరిషత్‌ల గడువు జూలై 2024లో ముగిసింది. స్థానిక సంస్థలకు పాలక మండళ్లు లేకపోవడం వల్ల కేంద్రం నుంచి వచ్చే నిధుల విడుదలలో జాప్యం జరుగుతున్నది. తద్వారా ఏటా ప్రభుత్వం రూ.1,500 కోట్లు నష్టపోతున్నది. అందుకే ఏ మాత్రం ఆలస్యం చేయకుండా వెంటనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించేందుకు సర్కారు సిద్ధం అవుతున్నది. ఇప్పటివరకు 42 శాతం రిజర్వేషన్ల కోసం వేచిచూసిన ప్రభుత్వం.. ఆ మేరకు రిజర్వేషన్లు కల్పిస్తూనే ఎన్నికలు నిర్వహించాలని భావిస్తున్నది. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను అమలు చేయాలనే లక్ష్యంతోనే ఇప్పటివరకు ఎన్నికలు నిర్వహించలేదు. అయితే.. రిజర్వేషన్ల అమలుపై, స్థానిక సంస్థల ఎన్నికలపై అధికారులకు సీఎం రేవంత్ రెడ్డి కీలక ఆదేశాలు జారీ చేసినట్లు తెలిసింది.

ఎన్నికలకు ఏర్పాట్లు..

ఇప్పటికే ఎన్నికల నిర్వహణకు ఆలస్యం అవుతుండటంతో.. వెంటనే నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని సీఎం రేవంత్ ఆదేశాలు జారీ చేసినట్లు సమాచారం. అనుకున్న ప్రకారం 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూనే ఎన్నికలకు కార్యాచరణ సిద్ధం చేయాలని సూచించినట్లు తెలిసింది. అందుకు అనుగుణంగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను ఖరారు చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారని సమాచారం. మరోవైపు..




ఇప్పటికే 42 శాతం రిజర్వేషన్ బిల్లును కేంద్రానికి పంపించారు. కేంద్రం నుంచి సైతం రిజర్వేషన్ బిల్లుకు సానుకూల స్పందన వచ్చే అవకాశాలు ఉన్నట్లు సీఎం భావిస్తున్నారు. అందులో భాగంగానే.. ఆ దిశగా ఏర్పాట్లు చేయాలని ఆదేశాలు జారీ అయ్యాయని తెలిసింది. వచ్చే ఒకటి రెండు నెలల్లోనే ఎన్నికల క్రతువు ముగించేలా కృతనిశ్చయంతో ప్రభుత్వం ఉన్నట్లు తెలుస్తున్నది.

చట్టబద్ధం కాకుంటే.. రాజకీయంగా..

ఒక వేళ కేంద్రం 42 శాతం రిజర్వేషన్లకు ఆమోదం తెలపకుంటే.. ఇచ్చిన మాట ప్రకారం రాజకీయంగా రిజర్వేషన్లు అమలు చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉంది. ఇటీవల జరిగిన ఓ సభలోనూ రేవంత్ రెడ్డి ఇదే అంశాన్ని వెల్లడించారు. కేంద్రం ఒప్పుకోని పక్షంలో.. రాజకీయపరంగా పార్టీ తరఫున 42 శాతం బీసీలకు సీట్లు కేటాయిస్తామని హామీ ఇచ్చారు. అందులో భాగంగానే మిగతా పార్టీలకు సైతం సవాల్ విసిరారు. అన్ని పార్టీలు 42 శాతం కేటాయించాలని డిమాండ్ చేశారు. స్థానిక సంస్థల ఎన్నికలకు ఆలస్యం జరుగుతుండటంతో.. కేంద్రం వైఖరిపై ఎదురుచూస్తూనే.. రాష్ట్రంలో తదుపరి కార్యాచరణను అమలు చేసేందుకు సిద్ధం అవుతున్నట్టు తెలిసింది. అందుకే.. అధికారులకు సీఎం నుంచి ఆదేశాలు వెళ్లినట్టు సమాచారం. వెంటనే 42 శాతం రిజర్వేషన్లు ఖరారు చేసేందుకు చర్యలు చేపట్టాలని సూచించారని తెలిసింది.

# వైసిపి తప్పిదాలే రైతులకు శాపాలు

నివాస్ న్యూస్ ప్రతినిధి

పాలకొల్లు : వైసిపి ఐదేళ్ల పాలనలో చేసిన తప్పిందాలే నేడు రైతులకు శాపాలుగా మారాయని రాష్ట్ర జల వనరుల శాఖా మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు అన్నారు. గోరింటాడలో రూ.12 లక్షలతో గోరింటాడ మైనర్ డ్రెయిన్ తవ్వకం పనులను కూటమి నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రికి రైతులు, గ్రామస్తులు పెద్దసంఖ్యలో స్వాగతం పలికారు. మంత్రి రామానాయుడు మాట్లాడుతూ రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం రైతు పక్షపాతిగా పని చేస్తుందని, రైతులకు అవసరమైన కాలవల పనులను పెద్దఎత్తున చేపడుతున్నామని తెలిపారు.




ఈ కార్యక్రమంలో సర్పంచి మండెల పావని నాని, తహశీల్దార్ యడ్ల దుర్గాకిషోర్, ఎంపిడిఒ ఉమామహేశ్వరరావు, ఎఇ శ్రీనివాస్, ఎంపిటిసి మామిడిశెట్టి లలితకుమారి, నేతలు పాముల రజనీకుమార్, కోడి విజయభాస్కర్, మండెల త్రిమూర్తులు, అందికోటి వీరభద్రం, నెక్కంటి ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

# సిహెచ్ఓల సమ్మెకు సిఐటియు సంఘీభావం

నివాస్ న్యూస్ ప్రతినిధి

పల్నాడు జిల్లా : చాలీచాలని వేతనాలతో విశేష సేవలు అందిస్తున్న సిహెచ్ఓల సమస్యలు పరిష్కరించి పేదలకు సరైన వైద్య సేవలు అందేలా చూడాలని సిఐటియు పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.ఆంజనేయులు నాయక్ డిమాండ్ చేశారు. ఆయుష్మాన్ భారత్ ద్వారా పనిచేస్తున్న కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లు నరసరావుపేట పట్టణంలోని గాంధీ పార్క్ వద్ద చేపట్టిన నిరవధిక సమ్మె శుక్రవారం 26వ రోజుకు చేరుకుంది. సమ్మె శిబిరాన్ని సందర్శించిన ఆంజనేయులు నాయక్ వారికి మద్దతుగా మాట్లాడుతూ ఇన్ని రోజులుగా వారు ఆందోళన చేస్తున్నా ప్రభుత్వం, వైద్యారోగ్య శాఖ అధికారులు స్పందించకపోవడం తగదన్నారు. ఆరేళ్లు సర్వీస్ పూర్తయిన




వారిని క్రమబద్ధీకరించాలని, ఇంక్రిమెంట్లతో పాటు పిఎఫ్ చెల్లించాలని కోరారు. కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌ల కరెంటు బిల్లులు, అద్దె బకాయిలు చెల్లించాలన్నారు. ఆయుష్మాన్ భారత్, రాష్ట్ర వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖల కింద విలేజ్ హెల్త్ క్లినిక్‌లలో సిహెచ్ఓల విశేష సేవలున్నాయని వివరించారు. 2023లో ఎన్.హెచ్.ఎం ఉద్యోగులకు 23 శాతం వేతన సవరణ ఇచ్చి సిహెచ్.ఓ లకు వేతన సవరణలు చేయలేదని గుర్తు చేశారు. ప్రతినెలా ఇవ్వాల్సిన ప్రోత్సాహాలు ఇవ్వకుండా తీవ్ర జాప్యం చేయడంతో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు.సిహెచ్ఓల సంఘం జిల్లా అధ్యక్షులు ఎం.అనుపమ, ఉపాధ్యక్షులు కె.వినోద్, జిల్లా కో ఆర్డినేటర్ బి.సాగర్, ప్రధాన కార్యదర్శి రాము మాట్లాడుతూ వైద్య ఆరోగ్య శాఖ ఉన్నతాధికారులు తమ శిబిరం వద్దకు వచ్చి డిమాండ్లు విని వెళ్లిపోయారని, అనంతరం ఎవరూ స్పందించలేదని చెప్పారు.

# వంద శాతం లక్ష్యాలను సాధించాలి : కలెక్టర్

నివాస్ న్యూస్ ప్రతినిధి

లక్కిరెడ్డిపల్లె మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలలో ప్రతి ఇంటికి వెళ్లి తడి పొడి చెత్తలను వేరువేరుగా సేకరించాలని, ఈ విషయంలో ప్రజలలో అవగాహన పెంచాలని కలెక్టర్ శ్రీధర్ చామకూరి అధికారులకు ఆదేశించారు. శుక్రవారం మండలంలో కలెక్టర్ ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. అనంతపురం పంచాయతీలోని చెత్త నుండి సంపద సృష్టి తయారీ కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. పంచాయతీ పరిధిలో ఎన్ని హాబిటేషన్స్, ఎన్ని కుటుంబాలు ఉన్నాయి, ఎంతమంది క్లాప్ మిత్రలు ఉన్నారు, రోజువారీ చెత్త సేకరణ చేస్తున్నారా, వారానికి ఎన్ని రోజులు చెత్త సేకరణకు వెళ్తున్నారు, ఎన్ని వాహనాలు ఉన్నాయి, సేకరించిన చెత్త సెగ్రిగేషన్ చేస్తున్నారా లేదా, నేడు సేకరించిన చెత్తను ఎక్కడ డంప్ చేశారని కలెక్టర్ ప్రశ్నించగా పంచాయతీ సెక్రటరీలు సరిగా సమాధానాలు చెప్పలేదు. విధుల పట్ల నిర్లక్ష్యం వహించడమే కాకుండా ఉన్నత అధికారుల ఆదేశాలు కూడా పాటించకపోవడంతో అనంతపురం గ్రామ పంచాయతీ సెక్రటరీ ఎం.మధుసూధన, మద్దిరేవుల గ్రామ పంచాయతీ సెక్రెటరీ ఎం.ఎన్.రజనీష్‌రెడ్డిలను సస్పెండ్ చేయాలని అధికారులకు కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. అనంతరం స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో మండల అధికారులతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఇంటికి వెళ్లి తడి పొడి చెత్తలను వేరువేరుగా సేకరించాలన్నారు. ఈ విషయంలో ప్రజలకు అవగాహనకల్పించాలని సూచించారు. ప్రభుత్వ పథకాల అమలుపై ఆయా శాఖల అధికారులతో సమీక్షించారు. వ్యవసాయ ఉద్యాన పంటలపై సమీక్షించారు. గృహ నిర్మాణ శాఖ సమీక్షలో భాగంగా వారం రోజుల ప్రగతిని సమీక్షించారు. పేద ప్రజల ఆర్థిక పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం ఇంటి నిర్మాణాలు త్వరగా పూర్తి చేసుకో వడానికి బీసీ, ఎస్సీలకు రూ.50 వేలు, ఎస్టీలకు రూ.75 వేలు చొప్పున అద నంగా ఆర్థిక సహాయం అందజేస్తుందని పేర్కొన్నారు. తాగునీటికి ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకోవాలని ఆర్డబ్ల్యూఎస్ అధికారులను ఆదేశించారు.

# బాలలు విద్యాభ్యాసంతో ఉన్నత శిఖరాలు అధిరోహించాలి : సిడిపిఓ గజలక్ష్మి

ఆలమూరు :నివాస్ న్యూస్ ప్రతినిధి బాలలు ఉత్తమ విద్య నభ్యసించి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని సిడిపిఓ ఏ.గజలక్ష్మి అన్నారు. మండలంలోని చెముడులంక పంచాయతీ కార్యాలయంలో బాలల హక్కులు వాటి సంరక్షణ చట్టంపై ప్రత్యేక కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం కిషోరి బాలికలకు ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా హాజరైన ఆమె మాట్లాడుతూ కిషోరి వికాసంలో భాగంగా విద్య హక్కు, ఓపెన్ స్కూల్ విధానంపై శిక్షణ ఇచ్చారు. అలాగే కిశోరీ బాలికలకు ఫోక్సో చట్టంపై తప్పకుండా అవగాహన కలిగి ఉండాలన్నారు. బాలల మనుగడ, వారి సంరక్షణ, భాగస్వామ్యం, అభివృద్ధిని, సార్వత్రిక హక్కులను, ముఖ్యంగా డ్రాప్ అవుట్లు తగ్గించుకోవాలని ఆమె ఆకాంక్షిస్తూ వివరించారు. అలాగే బాలలపై దుర్భాషలు, అఘాయిత్యాలు, నిర్లక్ష్యాలను నిరోధించడానికి చర్యలు ఉంటాయన్నారు. అలాగే సరైన ఆశ్రయం లేని వారికి, పేదలకు, అనారోగ్య పరిస్థితుల్లో ఉన్నవారికి ప్రభుత్వం అండగా పనిచేస్తుందన్నారు. బాలల హక్కులలో భాగంగా వారికి పూర్తి ప్రయోజనాలు చేకూరేందుకు గాను చట్టం చేయబడిందన్నారు. అలాగే బాలల హక్కుల సంరక్షణకు చట్టబద్ధత కల్పించడం, ఉల్లంఘించే వారిపై అధికార యంత్రాంగం చర్యలు తీసుకోవడం వంటివి ఈ చట్ట కర్తవ్యంలో భాగమన్నారు. ఇందులో భాగంగా పుట్టిన ప్రతి ఒక్కరికి గుర్తింపు అవసరమన్నారు. అందుకు శిశు వు దగ్గర నుంచి ఐదేళ్ల లోపు బాలల వరకు ప్రతి ఒక్కరికి ఆధార్ ఎన్రోల్మెంట్



తప్పకుండా చేసుకోవాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో జిఎంఎస్కేలు బి.శాంతి, సాధనలు ఐసిడిఎస్ సూపర్వైజర్ బి.వరలక్ష్మి దేవి, విఓఎలు వెంకటలక్ష్మి, విజయలక్ష్మి ఏఎన్ఏంలు బి.మంగాదేవి, యు.జ్యోత్స్నారాణి, అంగన్వాడీలు యు.సుశీల, కె.సూర్య కుమారి, జి.సత్యవతి, వి.రామలక్ష్మి, కె.జ్యోతి, ఆశాలు, కిషోరీ బాలికలు పాల్గొన్నారు.

# తెలుగు భాషా బోధనపై కేంద్ర పౌర విమానయాన శాఖా మంత్రి రామ్మోహన్ నాయుడుకి వినతి



శ్రీకాకుళంనివాస్ న్యూస్ ప్రతినిధి రాష్ట్రంలోని ప్రాథమికోన్నత పాఠశాలలో తెలుగు భాషా బోధనకు ఉపాధ్యాయుడు లేకుండా జీవో జారీ చేసిన పాఠశాల విద్యాశాఖ తీరును రాష్ట్ర భాషోపాధ్యాయ సంస్థ నిర్వాహకులు శుక్రవారం శ్రీకాకుళం జిల్లా శాఖ ప్రతినిధులు పౌర, విమానయాన శాఖామంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడుకు విన్నవించారు. ఈ మేరకు వారు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా 2001 నుంచి విస్తృతంగా ప్రాథమికోన్నత పాఠశాలలు నెలకొల్పిన నాటి నుంచి నేటి వరకు సబ్జెక్ట్ టీచర్లకు కొరత లేకుండా బోధన జరిగిందన్నారు. కానీ పాఠశాల విద్యాశాఖ తాజాగా జారీ చేసిన రేషనలైజేషన్ జీవోలో ప్రాథమికోన్నత పాఠశాలలో తెలుగు భాషోపాధ్యాయుడి పోస్టును లేకుండా చేశారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. 75 మంది విద్యార్థులు ఉంటే ఉన్నత పాఠశాల మంజూరు చేసిన ప్రస్తుత పరిస్థితులలో ప్రాథమికోన్నత పాఠశాలల్లో 141 మంది విద్యార్థుల రోల్ దాటితే తెలుగు పోస్టు ఇస్తామని చెప్పడం ఆశ్చర్యకరంగాను, ఆందోళనకరంగాను ఉందని అన్నారు. తక్షణమే పాఠశాల విద్యాశాఖ తీసుకొచ్చి న హేతుబద్ధీకరణ జీవోలో అహేతుక అంశాలను తొలగించాలని, ప్రాథమికోన్నత పాఠశాలలో తెలుగు పోస్టును పునరుద్ధరించేలా చర్యలు తీసుకోవాలని వారు కోరారు. మంత్రిని కలిసిన

వారిలో కూన రంగ నాయకులు, గొడబ మేరీ ప్రసాద్, చింతపల్లి జనార్ధన రావు, మజ్జి వెంకట రమణ అరసవిల్లి గణపతి రావు, మజ్జి వెంకట రమణ, రాడ గణపతి రావు, వడిగి రమణ మూర్తి, గోర అమర్ నాథ్, వై. విశ్వనాథం, రాణ సంధ్యా రాణి, దున్న విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# రైవాడకు పొంచి ఉన్న ప్రమాదం

అనకాపల్లి :నివాస్ న్యూస్ ప్రతినిధి రైవాడ ప్రాజెక్టుకు ప్రమాదం పొంచి ఉందని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు డి వెంకన్న పేర్కొన్నారు శుక్రవారం రైవాడ గేట్లను పరిశీంచిన అనంతరం అయిన మాట్లాడారు. రైవాడ ప్రాజెక్టు నిర్మాణం జరిగి సుమారుగా ఐదు దశాబ్దాల కావస్తుందని తెలిపారు, గేట్లు పూర్తిగా శిదిల వ్యవస్తకు చేరుకోవడం స్పిల్వే స్పియర్లు బీటలు బారిపోవడం జరిగాయని తెలిపారు, దీని యెక్క ప్రమాదాన్ని ఇరిగేషన్ అదికారులు గుర్తించి నిపునులను తీసుకు వచ్చి చూపించి పునర నిర్మాణం కోరకు ప్రతి పాదనులు పంపించిన ప్రభుత్వానికి చీమకుట్టినట్టు అయిన,లెదన్నారు,336 కోట్లు ప్రపంచబ్యాంకు నిదులు తీసుకు వచ్చి ప్రాజెక్టు అభివఅద్ధి చేస్తామని కూటమి ప్రభుత్వ ప్రకటించిన దీనికి అతి గతి లెదన్నారు, ఉమ్మడి విశాఖపట్నం జిల్లా లోని,అత్యంత కీలకమైన ప్రాజెక్టు,అని దీనిని పాలకులు పూర్తిగా నిర్లక్ష్యం చేసారని తెలిపారు, యలమంచిలి రాంబిల్లి మునగపాక అచ్చుతాపురం కె కోటపాడు దేవరాపల్లి చోడవరం మండలాల్లో వేలాది ఎకారాలు భూములకు సాగునీరు అందిస్తుందని తెలిపారు,దీంతో పాటు ఐదున్నర లక్షలు మంది విశాఖ ప్రజల తాగునీరు అవసారాలు తీరుస్తందని తెలిపారు ఒకప్పుడు స్టీల్ ప్లాంట్ నిర్మాణానికి పూర్తిగా ఉప యోగ పడిందని తెలిపారు వచ్చే వర్షా కాలానికి వరద నీరు వచ్చి చేరితే రీపేరులో ఉన్న గేట్లుకు ప్రమాదం ఎర్పడితె శారదా నది పరివాహక ప్రాంతం చుట్టు ప్రక్కల గ్రామాలు పట్టణ ప్రాంతం మొత్తం తుడిసి పెట్టుకు పోతాయని అన్నారు,ఇప్పటికే అనేక ప్రమాదాలు జరుగు తున్నాయని ప్రాణా నష్టం హస్తినష్టం జరగకముందే ప్రభుత్వ ప్రాజెక్టు అబివఅద్ధి కి కావలసిన నిధులను మంజూరు చేయాలని రైవాడ వద్ద పోంచి ఉన్న ప్రమాదం నుండి కాపాడాలని కోరారు ,రైవాడ జలాశయం ఆధునికీకరణ పనులను రూ.336 కోట్లు అవసరం అవుతాయని జలవనరుల శాఖ జిల్లా అధికారులు నివేదిక రూపొందించి.దీనిని రాష్ట్ర ప్రభుత్వానికి




పంపారని. ఆధుని కరణలో భాగంగా ఎర్త్ డ్యామ్, స్లూయిస్, సబ్వే, స్పిల్వే, గేట్లు ఆధునికీకరణ, ఇతరత్రా పనులు చేస్తున్నట్లు చేబుతున్న బీటలు బారిన రైవాడ స్పిల్వేకు మరమ్మతులు చేయడం కన్నా కొత్త స్పిల్వే నిర్మించడం ఉత్త మమని జలవనరుల శాఖ ప్రతి పాదించించారని అయితే కాపర్ డ్యామ్ నిర్మించిన తరువాతే స్పిల్వే నిర్మించాలి. ఇందుకోసం ప్రస్తుత స్పిల్వే ఉంచాలా? తొలగించాలా? అన్నదాని పై త్వరలో నిర్ణయం తీసుకుంటామని అదికారులు చేబుతున్నారని తెలిపారు,కేంద్ర జలవనరులు సంఘం అమోదం తెలిపినట్లు కూటమి నాయకులు చేబుతున్న ఆర్ధిక సంఘం అమోదం రావల్సి ఉందని అన్నారు,దీనిపై రాష్ట్ర ప్రభుత్వం జోక్యం చేసుకొని పూర్తి స్థాయిలో నిదులు మంజూరు చేసి ప్రాజెక్టు ఆదునికరణ చేపాట్టాలని లేకుంటే ప్రాజెక్టుకు తీవ్రమైన ప్రమాదం పోంచి ఉందని వెంకన్న తెలిపారు ,

# జానపద కళారూపాలే భారతీయ సంస్కృతి కి జీవనాడులు

పెద్దాపురం : జానపద కళారూపాలే భారతీయ సంస్కృతికి జీవనాడులని ప్రజానాట్యమండలి సీనియర్ కళాకారుడు దారపురెడ్డి కృష్ణ అన్నారు. స్థానిక యాసలపు సూర్యారావు భవనంలో పెద్దాపురం చిల్డ్రన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వేసవి శిబిరంలో శుక్రవారం విద్యార్థులకు నిర్వహించిన జానపద నృత్యాలు, కోలాట కళారూపాల శిక్షణా శిబిరంలో ఆయన ప్రసంగిస్తూ జానపద నృత్యాలు, జానపద పాటల్లో భారతీయ సాంస్కృతిక జీవితమంతా మిళితమై ఉంటుందన్నారు. కళారూపాల ప్రదర్శనలలో ప్రేక్షకులను మమైకం చెయ్యగలిగిన శక్తి జానపద కళారూపాలకు మాత్రమే ఉందన్నారు. మన సంస్కృతిని రక్షించుకోవాలంటే మన సంస్కృతిలో మిళితమైన కళారూపాలు, పాటలు, నృత్యాలపై చిన్ననాటి నుండి బాలలకు అవగాహన పెంచాలన్నారు. చిల్డ్రన్స్ క్లబ్ గౌరవాధ్యక్షులు బుద్ధా శ్రీనివాస్ పర్యవేక్షణలో నిర్వహించిన ఈ శిబిరంలో కోలాట రూపకాలపై ఊటా అంజలి, అనూషా, జిస్వితా లు శిక్షణ ఇచ్చారు. జానపద నృత్యాలపై సందీప్, కూనిరెడ్డి రవి, అమృత, నమ్రత లు శిక్షణ ఇచ్చారు. అలాగే కుట్లు, అల్లికలు కు సంబంధించి రత్నం శిక్షణ ఇచ్చారు. కర్ర సాము లో నీలపాల కృష్ణ, పద్యాలు పాడటంలో తాటిగడప సుబ్బారావు లు శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో చిల్డ్రన్స్ క్లబ్ కార్యదర్శి రొంగల అరుణ్ కుమార్, సాయి, బంగారం, నేహా, రేణుక, లలిత, లావణ్య, సందీప్, హర్ష, భాషా, పవన్ కుమార్, మనోజ్, కృష్ణ, నరసింహమూర్తి పాల్గొన్నారు.


# హీరోయిన్ చెల్లి.. మళ్లీ హీటెక్కించిందిగా.



నేహా శర్మ చెల్లెలిగా సినీ ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇచ్చిన ఐషా, తన అందం, ఫిట్నెస్, ఫ్యాషన్ స్టైల్తో యూత్లో మంచి క్రేజ్ సంపాదించుకుంది. బాలీవుడ్ ముద్దుగుమ్మ ఐషా శర్మ తన గ్లామర్ డోస్తో మళ్లీ ట్రెండ్లోకి వచ్చేసింది. నేహా శర్మ చెల్లెలిగా సినీ ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇచ్చిన ఐషా, తన అందం, ఫిట్నెస్, ఫ్యాషన్ స్టైల్తో యూత్లో మంచి క్రేజ్ సంపాదించుకుంది. మోడలింగ్ రంగం నుంచి వచ్చిన ఆమె, తన గ్లామర్ లుక్తో సినీ ప్రేక్షకుల దృష్టిని ఆకర్షించింది. బాలీవుడ్లో 'సత్యమేవ జయతే' చిత్రంతో హీరోయిన్గా మారిన ఐషా,

# హర్రర్ కనకరాజు కోసం జాంబీ ఐటెం...!


కొరియన్ కనకరాజు సినిమాలో వరుణ్ తేజ్కి జోడీగా రితికా నాయక్ హీరోయిన్గా నటిస్తున్న విషయం తెల్సిందే. ఇటీవలే ఆమె షూటింగ్లో పాల్గొన్నట్లు సమాచారం అందుతోంది. వరుణ్ తేజ్ హీరోగా మేర్లపాక గాంధీ దర్శకత్వంలో రూపొందుతున్న హర్రర్ కామెడీ మూవీ 'కొరియన్ కనకరాజు'. ఈ సినిమాను ఇటీవల ప్రారంభించారు. కొన్ని రోజుల క్రితం సినిమా షూటింగ్ ప్రారంభంకు సంబంధించిన వీడియోను విడుదల చేసి అందరి దృష్టిని ఆకర్షించారు. అనౌన్స్మెంట్ వీడియోతోనే సోషల్ మీడియాలో సినిమా గురించి పాజిటివ్ బజ్ కలిగేలా మేకర్స్ చేశారు. ఈ సినిమాలో వరుణ్ తేజ్తో పాటు కీలక పాత్రలో కమెడియన్ సత్య కనిపించబోతున్నాడు. అనౌన్స్మెంట్ వీడియలో ఆయన కామెడీ నవ్వు తెప్పించింది. ఈ మధ్య కాలంలో సత్య నటించిన సినిమాలకు మంచి స్పందన దక్కుతోంది. అతడి కామెడీకి మంచి మార్కులు దక్కుతున్నాయి. అందుకే ఈ సినిమాలో ఆయన కామెడీ ఆకట్టుకునే అవకాశాలు ఉన్నాయి. కొరియన్ కనకరాజు సినిమాలో వరుణ్ తేజ్కి జోడీగా రితికా నాయక్ హీరోయిన్గా నటిస్తున్న విషయం తెల్సిందే. ఇటీవలే ఆమె షూటింగ్లో పాల్గొన్నట్లు సమాచారం అందుతోంది. సినీ వర్గాల నుంచి అందుతున్న సమాచారం ప్రకారం ఈ సినిమాలో మరో హీరోయిన్ కూడా కనిపించబోతుంది. ఆ హీరోయిన్ మరెవ్వరో కాదు దక్ష నాగర్కర్. ఆ మధ్య తేజ సజ్జా, ప్రశాంత్ వర్మల కాంబోలో వచ్చిన జాంబీ రెడ్డి సినిమాలో హీరోయిన్గా నటించి మెప్పించిన దక్ష ఆ తర్వాత పలు సినిమాల్లో చిన్నా చితకా పాత్రల్లో కనిపిస్తూ వస్తుంది. ఆ మధ్య నాగార్జున, నాగ చైతన్య



సినిమా బంగార్రాజులో ప్రత్యేక పాటలో కనిపించడం ద్వారా మరింత పాపులారిటీని సొంతం చేసుకుంది. ఆయన మాటను ఇప్పటికీ ఫాలో అవుతున్నా గత ఏడాది లవ్ మి, స్వాగ్ సినిమాల్లో నటించిన ఈ అమ్మడు తాజాగా కొరియన్ కనకరాజు సినిమాలో నటిస్తున్నట్లు తెలుస్తోంది. హీరోయిన్గా కాకుండా ఒక ఐటెం సాంగ్లో ఈమె కనిపించబోతుందనే వార్తలు వస్తున్నాయి. ఈమధ్య కాలంలో ఐటెం సాంగ్స్లో హీరోయిన్స్ నటిస్తున్నారు. ఐటెం సాంగ్స్ చేసిన హీరోయిన్స్కి మంచి గుర్తింపు లభిస్తుంది. కనుక దక్ష నాగర్కర్కి కచ్చితంగా మంచి స్పందన వచ్చే అవకాశాలు ఉన్నాయి. మేర్లపాక గాంధీ మంచి కాన్సెప్ట్ ఓరియంటెడ్ సినిమాలను చేస్తాడనే టాక్ ఉంది.

# డాగ్స్‌తో బోల్డ్ నటి స్నేహం

సందీప్ కిషన్ జోరు చిత్రంలో నటించింది ప్రియా బెనర్జీ. ఈ చిత్రంలో రాశీ ఖన్నా నటనతో పాటు ప్రియా బెనర్జీ వేడెక్కించే గ్లామర్ షో ఆకట్టుకుంటుంది. చిత్రంలో నటించింది ప్రియా బెనర్జీ. ఈ చిత్రంలో రాశీ ఖన్నా నటనతో పాటు ప్రియా బెనర్జీ వేడెక్కించే గ్లామర్ షో ఆకట్టుకుంటుంది. బోల్డ్ అండ్ డస్కీ బ్యూటీగా పేరున్న ప్రియా బెనర్జీ 2013లో చిత్రంతో టాలీవుడ్ కి పరిచయమైంది. అడవి శేష్ నటించి స్వయంగా దర్శకత్వం వహించిన చిత్రమిది. కృష్ణ విజయ్, నారా రోహిత్ ప్రధాన పాత్రలు పోషించిన చిత్రంలోను ప్రియా బెనర్జీ నటించింది. ప్రియా అందచందాలు, గ్లామర్ డోస్ యూత్కి నచ్చినా, ఆ తర్వాత రేర్ గా ఛాన్సులొచ్చాయి. పలు తమిళ హిందీ చిత్రాల్లోను ప్రియా నటించింది. ప్రియా సోషల్ మీడియా ఫోటోలు అంతర్జాలంలో వైరల్ గా మారుతున్నాయి. ఈ బ్యూటీ డాగ్స్ తో స్నేహంగా ఉంటుంది. అందుకు సంబంధించిన కొన్ని ఫోటోలు వీడియోలను ఇన్స్టాలో షేర్ చేయగా, అవి వైరల్ గా మారుతున్నాయి. టీజర్ ఎలా ఉందంటే? ప్రేమికుల రోజున పెళ్లి: తాజా సమాచారం మేరకు బ్యూటీ ప్రియా బెనర్జీ పెళ్లి కబురు అందించింది. ప్రముఖ నటుడు ప్రతిక్ పాటిల్ బబ్బర్ – ప్రియా బెనర్జీ కొంతకాలంగా డేటింగ్ చేస్తున్నారు. ఫిబ్రవరి 14న ప్రేమికుల దినోత్సవం రోజున వివాహం చేసుకోనున్నారు. ఈ పెళ్లికి ఇరు కుటుంబ సభ్యులు, కొద్ది మంది బంధుమిత్రులు మాత్రమే హాజరవుతారు. ఈ వేడుక ముంబై– బాంద్రాలోని ప్రతీక్ ఇంట్లో జరుగుతుందని భావిస్తున్నారు. ప్రతిక్ బబ్బర్ – ప్రియా బెనర్జీ నవంబర్



2023లో నిశ్చితార్థం చేసుకున్నారు. గత సంవత్సరం ప్రేమికులు బాంబే టైమ్స్ నిర్వహించిన వాలెంటైన్స్ స్పెషల్ ఇంటర్వ్యూలో కనిపించారు. ప్రియాతో ప్రతీక్ తొలి చూపులోనే ప్రేమలో పడిపోయానని ఇంటర్వ్యూలో చెప్పాడు.

నివాస్ న్యూస్ సినిమా



నభానటేష్ హాట్ ఇన్ పింక్